తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ల ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

సొంతింటి కల సాకారం కోసం...

# క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో-2026

-రేపు తిరుపతిలో ప్రారంభం




తిరుపతి,ఆగస్టు 5(ప్రభాతవార్త)ప్రతినిధి: సొంతింటి కలను సాకారం చేసుకోవాలను కునేవారికి ఒకే వేదికపై నాణ్యమైన గృహ, స్థల ప్రాజెక్టులను పరిచయం చేయడం కోసం క్రెడాయ్ తిరుపతి చాప్టర్ ప్రాపర్టీ ఎక్స్‌పో-2026ను నిర్వహిస్తోంది. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకమైన కొనుగోళ్లకు ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో ఈ ఎక్స్‌పో రేపటి నుండి ఈనెల 6, 7, 8 తేదీల్లో తిరుపతి డిబిఆర్ హాస్పిటల్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ తిరుపతి చాప్టర్ చైర్మన్ కె. గోపినాథ్, అధ్యక్షుడు రాంప్రసాద్, కార్యదర్శి రాజేష్‌బాబు తెలిపారు.బుధవారం క్రెడాయ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్రాపర్టీ ఎక్స్‌పోలో తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, డెవలపర్లు తమ అత్యాధునిక గృహ, విల్లా, అపార్ట్‌మెంట్, వెంచర్ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ఒకే వేదికపై అనేక ప్రాజెక్టులను పరిశీ లించి, వాటి ధరలు, సౌకర్యాలు, నిర్మాణ నాణ్యత, చెల్లిం పు విధానాలు తదితర వివరాలను నేరుగా సంబంధిత సంస్థల ప్రతినిధుల నుంచి తెలుసుకునే అవకాశం సందర్శకులకు కల్పిస్తున్నామని చెప్పారు. ఇల్లు కొనుగోలు చేయాలనుకునే మధ్యతరగతి కుటుంబాలు, పెట్టుబడులు పెట్టాలనుకునే వారు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థలాలు కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ఎక్స్‌పో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలి పారు. వివిధ బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు కూడా ఎక్స్‌పోలో పాల్గొని గృహ రుణాలపై ప్రత్యేక సల హాలు అందించడంతో పాటు తక్కువ వడ్డీ రేట్లు, సులభ రుణ ప్రక్రియ, ఈఎంఐ సదుపాయాలపై పూర్తి వివ రాలు తెలియజేయ నున్నాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారులకు నమ్మకాన్ని పెంపొ ందించడమే క్రెడాయ్ లక్ష్యమని, నాణ్యమైన నిర్మాణాలు, చట్టబద్ధమైన ప్రాజెక్టులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ఎక్స్‌పో వేదికగా నిలుస్తుందని వివరించారు.తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వివిధ ప్రాజెక్టులను పరిశీలించి తమకు అనుకూలమైన గృహంగానీ స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని క్రెడాయ్ ప్రతినిధులు రాంప్రసాద్,

# తప్పులు లేకుండా రీ-సర్వే

- 22ఎ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్
- పిజిఆర్ఎస్ వినతులపై క్షేత్ర స్థాయి పరిశీలన
- కలెక్టర్ సుమిత్‌కమార్



ఆర్డీఓలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్

చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల రీ-సర్వే కార్యక్రమంలో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి బుధవారం పిజిఆర్ఎస్‌కు వచ్చిన వినతులు, రీ-సర్వే, 22ఎ భూములపై, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ తదితర అం శాలపై తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ మోహన్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 22ఎ అర్జీల పరిష్కారంకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే అర్హులైన పట్టాదారులకు ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం జరిగేలా అన్ని స్థాయిల్లో సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే అధికారుల ప్రథమ కర్తవ్యం అన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రతి వారం 150 నుండి 170 వినతిపత్రాలు అందుతు న్నాయని, వీటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తహసిల్దార్లు ప్రతి వారం ఒక పది రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తే జిల్లాలో రెవెన్యూ సమస్యలు పూర్తి స్థాయిలో తగ్గుముఖం పడుతాయన్నారు. అర్హులైన ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి సత్వర పరిష్కారం అందించడానికి రెవెన్యూ టీమ్ కృషి చేయాలన్నారు. 22ఎ నిషేధిత భూముల జాబితాలో పొరబాటున నమోదైన పట్టా భూముల తొలగింపు అధికారం రెవెన్యూ డివిజన్ అధికారులకు బదలాయించడం వల్ల అర్జీల పరిష్కారం వేగంగా జరుగాలన్నారు. రీసర్వేలో తప్పులు దొర్లకుండా నాణ్యమైన రికార్డులు రూపొందించాల న్నారు. సరిహద్దుల నిర్ధారణ, భూ రికార్డుల నవీకరణ, మ్యాప్‌ల తయారీ తదితర ప్రక్రియలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. డిఎల్‌డిఎ రవికుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్డీఓలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టం కఠినంగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త: జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు బుధవారం ప్రీకన్సెప్షన్, ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ జిల్లా స్థాయి ఏ ఆర్ టి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని, ఈ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించే ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, స్కాన్ కేంద్రాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లింగ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆడ శిశువు సంరక్షణకు అందరు ముందుకు రావాలన్నారు. చిట్టమూరు, కెవిబిపురం, పెళ్లకూరు ,సూళ్లూరుపేట, పుత్తూరు మండలాల్లో సెక్స్ రేషియో తక్కువగా ఉండటానికి గల కారణాలను ఎక్స్పర్ట్ కమిటీ ద్వారా విశ్లేషించి నివేదిక సమర్పించాలన్నారు ఈ సమావేశంలో భాగంగా పీసీపీ ఎన్‌డీటీ చట్టం పరిధిలో: కొత్త స్కాన్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు 4 దరఖాస్తులు, 13 రెన్యువల్ దరఖాస్తులు,20 మార్పుల (మాడిఫికేషన్స్) దరఖాస్తులు, ఏడు ఎఆర్టి సెంటర్లకు దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు. అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వున్న వాటికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. మూడు ఎఆర్టి సెంటర్లలో సిబ్బంది మరియు రికార్డుల నిర్వహణ సరిగా లేదని ఏఆర్టి సెంటర్లను తనిఖీ చేసిన బృందం తెలపడంతో ఆ మూడు సెంటర్లకు ప్రస్తుతం అనుమతులను వాయిదా వేయాలని కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

50వేల ఇళ్లకు సోలార్‌తో...

# దేశంలోనే రికార్డు

-సిఎం చంద్రబాబు చొరవతో 10వేల కోట్ల పెట్టుబడులు
-88వేలమందికి ఉపాధికి అవకాశం
-త్వరలో ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
-కృష్ణగిరి-పలమనేరు ఫోర్‌లైన్ పనులు త్వరలో
-కుప్పం-బెంగళూరు ఔటర్ రింగ్ రోడ్డుకు డిపిఆర్ పూర్తి
-స్వర్ణకుప్పం విజన్‌తో అభివృద్ధిలో ముందుకు
-కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్



సమావేశంలో ప్రసంగిస్తున్న కడ ప్రాజెక్ట్ డైరెక్టర్

కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో 50వేల ఇళ్లకు సోలరైజేషన్‌ను రానున్న మార్చి లోగా పూర్తి చేసి దేశంలోనే తొలిసారిగా రికార్డు సాధించనున్నట్లు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. బుధవారం కడ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కుప్పంలో 7450ఎస్సీ,ఎస్టీ గృహాలకు సోలరైజేషన్ పూర్తయిందని మిగతా 42వేల బిసి,ఒసి గృహాలకు సోలార్ పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు చొరవతో ఏడాదిన్నర కాలంలోనే కుప్పానికి 32 పరిశ్రమలు వచ్చాయని వాటి ద్వారా దాదాపు 10వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రస్తుతం ఓ పరిశ్రమ మొదలు కాగా 19 పరిశ్రమలు నిర్మాణ దశలో ఉండగా 12 పరిశ్రమల నిర్మాణ పనులు మొదలు కావాల్సి ఉందన్నారు. ఈ పరిశ్రమలన్నీ ప్రారంభం అయితే ప్రత్యక్షంగా 40వేలు, పరోక్షంగా 48వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. కృష్ణాజలాల ద్వారా కుప్పంలో ఇప్పటికే 127 చెరువులను నింపామని 2029నాటికి 550చెరువులకు పూర్తిస్థాయిలో నీరు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రతివారం కుప్పం అభివృద్ధిపై సమీక్ష జరుపుతున్నారని పేర్కొన్నారు.

**త్వరలో ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన :**

కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు త్వరలోనే సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారని కడ పి.డి. వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్లతో పాటు కొత్తగా పలమనేరు - కృష్ణగిరి మధ్య ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులు తొమ్మిది నెలల్లో మొదలవుతాయన్నారు. దీంతో పాటు కుప్పం - బెంగళూరు మధ్య ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంకు డిపిఆర్ దశ పూర్తయిందన్నారు. ఈ రహదారి సైతం మూడేళ్లలో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. కాగా కుప్పంలో 118కోట్లతో ఆధునాతన బస్‌స్టేషన్ నిర్మాణ పనులు త్వరలో మొదలుపెడతామన్నారు. కుప్పంలో అంతర్జాతీయ స్థాయిలో స్టేడియం నిర్మాణం, పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీ కరణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కడ పరిధిలో అభివృద్ధికి 1100కి.మీ.ల మేర మాస్టర్ ప్లాన్‌ను నవంబర్‌లో పూర్తి చేస్తామన్నారు. ఇందుకు ప్రజల అభిప్రాయం తీసుకుంటామన్నారు. కుప్పంలో 8 ఎకరాల్లో ఇస్కాన్ మందిరం సైతం నిర్మిస్తున్నట్లు చెప్పారు.

**స్వర్ణకుప్పం విజన్‌తో ముందుకు :**

కుప్పం సమగ్రాభివృద్ధిలో భాగంగా సిఎం ఆదేశాలతో స్వర్ణకుప్పం - స్వచ్ఛకుప్పం విజన్‌తో ముందుకు వెళ్తున్నట్లు కడ పి.డి. తెలిపారు. 330కి.మీ.ల అండర్ గ్రౌండ్ డ్రైన్ల నిర్మాణ పనులు ఏడాదిన్నరలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే రూరల్ వేస్ట్‌మేనేజ్‌మెంట్‌లో రాష్ట్రంలో కుప్పం ఐదో స్థానంలో ఉందన్నారు. కడ ద్వారా గ్రామాలకు 8వేల ఎల్ఇడి వీధి దీపాలు అందించామన్నారు. ప్రైమరీ సెక్టార్‌లో వ్యవసాయం, ఉద్యానవనం, పాడి పరిశ్రమ, పట్టురంగాల్లో వృద్ధి సాధించామన్నారు. ప్రజల తలసరి ఆదాయం సైతం 2.7లక్షలకు పెరిగిందన్నారు. కుప్పంలో గతంలో రోజుకు 4లక్షల లీటర్ల పాల ఉత్పత్తి ఉండగా ప్రస్తుతం 5.12లక్షలకు చేరిందన్నారు. దీన్ని 8లక్షలకు చేర్చుతామన్నారు. అలాగే 35వేల ఆవులకు ఉచితంగా లింగ నిర్ధారిత వీర్యంను అందించామన్నారు. కుప్పంలో చికెన్ ప్రాసెసింగ్ యూనిట్లు వచ్చాయన్నారు. రైతుల పంటల కొనుగోళ్లకు సంబంధించి బైబ్యాక్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు.

# పరిశోధనలకు... నైతిక విలువలే పునాది

-ఆచార్య టాటా నరసింగరావు




తిరుపతి విద్య, ఆగస్టు 5 ప్రభాతవార్త: కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో పరిశోధన వేగవంతమై నప్పటికీ, నైతిక విలువలు, మానవీయ మేధస్సు కలిసినప్పుడే పరిశోధనకు శాశ్వత గుర్తింపు లభిస్తు ందని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు అన్నారు. పరిశోధ నలో మౌలికతను కాపాడుకోవడం, ప్లాగరిజాన్ని నివారించడం ప్రతి పరిశోధకుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఎస్వీయూ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ ఎథిక్స్ అండ్ ప్లాగరిజం టూల్స్ అంశంపై మూడు రోజుల జాతీయ కార్యశాల బుధవారం సెనేట్ హాల్లో ప్రారంభమైంది. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి మాట్లాడుతూ, నేటి పరిశోధనల్లో ఏఐ సాధనాలను సమర్థంగా వినియోగించాల్సి న అవసరం ఉన్నప్పటికీ, పరిశోధనలో మానవీయ ఆలోచన, సృజనాత్మకత, నైతిక విలువలు ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. చైనాలో మౌలిక పరిశోధనలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం కారణంగా విజ్ఞాన రంగంలో వేగవంతమైన పురోగతి సాధ్యమైందని, అలాంటి పరిశోధన సంస్కృతి దేశాభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ పరిశోధకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక పరిశోధన వాతావరణాన్ని కల్పించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. రూసా నిధుల ద్వారా నాణ్యమైన పరిశోధనలకు వ్యక్తిగత ప్రాజెక్టులు మంజూరు చేసి పరిశోధనలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ప్రధాన వక్తగా పాల్గొన్న ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ కె. మనోజ్ కుమార్ మాట్లాడుతూ శోధ్‌గంగా, శోధ్‌సింధు వంటి జాతీయ డిజిటల్ పరిశోధన వేదికల వినియోగంపై వివరించారు.కార్యశాల కన్వీనర్ ఆచార్య కె. సురేంద్రబాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు పరిశోధనలకు ఉపయోగపడే 12 కీలక అంశాలపై నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధన నిపుణులు పాల్గొని పరిశోధకులకు మార్గనిర్దేశం చేయనున్నారని చెప్పారు.కార్యశాలలో తమిళనాడు నుంచి ఆచార్య రవి, శ్రీనివాస రాఘవన్, డాక్టర్ ఆర్ముగం, పుదుచ్చేరి నుంచి ఆచార్య సేవుకన్‌తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దడ పుట్టిస్తున్న... బియ్యం ధరలు

-అమ్మిన సరకుకు చెల్లింపుల్లేదు! -మిల్లర్ల వద్దకు ప్రదక్షిణలు చేస్తున్న రైతులు

**శ్రీకాళహస్తి పంటల ధాన్యాగారంగా ప్రసిద్ది చెందింది. ఈ ప్రాంతాల్లో రబీ సీజన్‌లో సుమారు 32వేల ఎకరాల్లో వరి పంటను వేస్తారు. పండించిన పంటను పొలాల్లోనే మిల్లర్లు తీసుకుంటారు. అయితే చెల్లింపులు చేయక అన్నదాతలను తమ చుట్టూ తిప్పుకుంటున్నారు. రైతులకు రూ.కోట్లు బకాయిలున్నట్లు సమాచారం. పర నెలలు గడుస్తున్నా చెల్లింపులు చేయకపోవటంతో అన్నదాతల ఆర్తనాదాలు వర్ణనాతీతంగా మారింది.శ్రీకాళహస్తికి చుట్టు ఉన్న శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కెవిబిపురం మండలాల్లో రైతులు పండించిన వరి పంటను శ్రీకాళహస్తిలోని మిల్లర్లే కాకుండా నెల్లూరు జిల్లాలోని వ్యాపారులు కల్లాల్లోనే సేకరించి తీసుకెళతారు. నాలుగు రోజుల్లో చెల్లింపులు చేస్తామనే వ్యాపారులు నెలలు గడుస్తున్నా సొమ్ములు ఇవ్వక తిప్పుకుంటున్నారు. ప్రతి సారి వ్యాపారులు మోసం చేస్తున్నా అన్నదాతలు మళ్ళీ మళ్ళీ మోసగాళ్లైన వ్యాపారులనే నమ్ముతున్నారు.**



శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ౦రైతులు ముందస్తుఖరీఫ్‌లో నీటి వసతి లేకున్నా, వ్యవసాయాధికారులు వరి పంటను వేయవద్దని చెబుతున్నా పట్టించుకోకుండా సాధారణ సాగుకుమించి సుమారు 35వేల ఎకరాల్లో వరి పంటను వేసారు. పంట చేతికొచ్చే సమయంలో నీరు లేకుండా తల్లడిల్లు తున్నారు. పంటను ఎలా దక్కించుకోవాలనే తపనతో తల్లడిల్లుతున్నారు. అయితే మార్కెట్లో రేటును చూసి రైతులు రోదిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అత్యధికంగా 1010,బిపిటి 5204 రకాలు వరిని పండిస్తారు.అయితే ఈ సారి 5204 కన్నా 1010 రకాలను అత్యధికంగా పండించారు.పంట చేతికొచ్చేందుకు సమయం పడుతుంది.అయితే మార్కెట్లో ధరలు ధగ ధగ మంటున్నాయి. రైతుల పంట చేతికొచ్చే సమయంలో 77 కిలోల బస్తా రూ.1100 మాత్రమే ఉండగా నేడు రూ.1800 పలుకుతుంది. దాంతో రైతులు ఇప్పుడు పంట చేతిలో లేదే అని వాపోతున్నారు.ఈ రకం ధాన్యంను మిల్లర్లు విస్తృతంగా కొనుగోలు చేస్తారు. వీటిని ప్రభుత్వానికి లెవికి అందిస్తారు.ఈ సారి రైతులు తక్కువగా వేసిన 7033 రకం వరి ధర రూ.2500 నుంచి 2800ల వరకు పలుకుతుంది. కానీ రైతుల చేతుల్లో పంట లేదు.

**మిల్లర్ల మాయాజాలం:**

శ్రీకాళహస్తి పరిసరాల్లో రైతులు పండించిన వరి పంటను చుట్టుపక్కల ఉన్న మిల్లర్లు పోలోమని కొనుగోలు చేస్తారు.కానీ చెల్లింపుల విషయంలో మిల్లర్లు రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నట్లు సమాచారం. పంట చేలలోనే పంటను లోడ్ చేసుకునే మిల్లర్లు,దళారి వ్యాపారులు చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం చేస్తూ రైతుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. ప్రస్తుతం బిడ్డలను పాఠశాలలు కళాశాలల్లో చేర్చాలి. తమకు రావాల్సిన సొమ్ములు చేతికి రాక పోగా రైతులు వడ్డీలకు అప్పులను చేయాల్సి వస్తుంది. మిల్లర్లు చెప్పిన వాయిదాలకు ప్రదక్షిణలు చేస్తున్నారు.కానీ పంట సేకరించిన మిల్లర్లకు దయ కల్గటం లేదు.రైతుల వద్ద కారుచౌకగా సేకరించిన బియ్యాన్ని మిల్లర్లు వెనువెంటనే విక్రయించి సొమ్ములు చేసుకుంటున్నారు. కానీ రైతులకు చెల్లింపుల కోసం తిప్పుకుంటున్నారు. శ్రీకాళహస్తి పరిసరాల్లో రైతులు పండించిన పంటలను,అలాగే రేషన్ బియ్యాలను సూళూరుపేటలోని మిల్లర్లు సేకరించి వాటిని ఐదారు సార్లు పాలిష్ చేసి మేలురకం బిపిటిలని రక రకాల బ్రాండ్‌లతో విక్రయిస్తున్నారు. ఇక్కడ తయారు చేసిన బియ్యాలను రక రకాల బ్రాండ్‌ల పేరుతో బస్తా 20 నుంచి 26 కిలోల వరకు ప్యాకింగ్ చేసి సరఫరా చేస్తున్నారు.ఓ వైపు దడ పుట్టించే ధరలతో దోచుకుంటూ మరో వైపు కొనుగోలు దారుల ను మోసం చేస్తూ తక్కువ తూకాలతో సరఫరా చేస్తున్నారు. నెల క్రితం 25కిలోల బస్తా రూ.1050లు ఉండగా అవే బియ్యాన్ని నేడు రూ.1600లు చేసారు. మార్కెట్లో బియ్యం ధరలను అదుపు చేయక ప్రభుత్వం మిల్లర్ల ద్వారా తక్కువ ధరలకు బియ్యం అంటూ హంగామా సృష్టించటం ప్రజల్లో విమర్శలకు అవకాశం కల్గిస్తుంది. దీనికి ఆధార్ కార్డు అంటూ లింక్‌పెట్టడం గమనిస్తున్న ప్రజలు ఎంత మందికి అందిస్తారు. మార్కెట్లో డిమాండ్ ఎంత? ప్రభుత్వం ఎంత మందికి అందిస్తారు? అనే విమర్శలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుత పంటలకు ఎల్‌నినో ప్రభావం ఉంటే వచ్చే ఏడాది పంట తగ్గాలి, ధరలు పెరగాలి. ఈ చిన్న లాజిక్‌ను ప్రభుత్వం గుర్తించక పోవటం గమనిస్తే ధరల నియంత్రణపై ఎంత పట్టు ఉందో అర్థమౌతుంది. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో సమస్య ఏమిటో? గుర్తించి బియ్యం ధరలను అదుపులో తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# పదవులు సరే...అధిష్టానం వద్ద పవరెంత!?

-తిరుపతి నేతలకు పరపతి ఉందా!



**ప్రభాతవార్త-తిరుపతి:**

తిరుపతిలో బడాయి ఫోజులు కొడుతున్న తెలుగుదేశం పార్టీలో నాయకులకు మాత్రం అధిష్టానం వద్ద పరపతి లేదనే వాదనలు గుప్పుమంటున్నాయి.ఏదో ఒకవంకతో 2024 ఎన్నికలకు ముందు ఇటీవల కాలంలో వలసలతో పార్టీలో చేరి పసుపుకండువాలు కప్పుకున్న నాయకులకు టిడిపి అధిష్టానం వద్ద పవరెంత అనేది మాత్రం కార్యకర్తలు బేరీజు వేస్తున్నారంటే పదవులు దక్కించుకున్న నాయకుల మాట ఏంటో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికిప్పుడు సంస్థాగత ఎన్నికలు నిర్వహించి పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు పదవులు కట్టబెట్టడంలో విఫలమైన నేతలు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఏంతవరకు సవాల్‌గా తీసుకుని పార్టీని గట్టెక్కిస్తారనేది జనంలోనేగాక కార్యకర్తల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. తిరుపతి నియోజకవర్గంలో పార్టీని ప్రాణసమానులుగా బావించి పనిచేస్తున్న కార్యకర్తలను తిరుపతి పార్లమెంటరీ కమిటీ కీలక నేతలుగానీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగానీ, నామినేటెడ్ పదవులు దక్కించుకున్న నాయకులు కూడా పేరుపెట్టి పిలిచే స్థాయిలో లేరంటే పదవుల్లో ఉన్న నేతల బలం ఏంటో చెప్పకనే అర్థమవుతుంది. రాష్ట్రంలో 2024లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అధికారికంగా కొనసాగుతున్నారు. ఆయన సొంత పార్టీలో నేతలనుగానీ, కార్యకర్తలను గానీ పట్టించుకోవడం లేదనే బలమైన ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఆ తరువాత టిడిపిలో కీలకంగా ఉన్న పదవుల్లోని నాయకులు అధిష్టానం జాతీయపార్టీ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు వద్దగానీ, జాతీయపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, యువనేత మంత్రి లోకేశ్ వద్దగానీ నాయకులు,కార్యకర్తల సమస్యలను విన్నవించి కష్టపడి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించడంలో మాత్రం ధైర్యం చేయలేని పరిస్థితిలో ఉన్నారనేది కార్యకర్తల్లో వినిపిస్తున్న వ్యాఖ్యలు. ఇందుకు నిదర్శనంగా తిరుపతిలో 50 డివిజన్లలో పార్టీని విస్తరించి సంస్థాగత పదవులు కట్టబెట్టాల్సి న పేరున్న నేతలు స్తబ్ధుగా ఉండటం వెనుక మాత్రం అర్థం ఉందనేది పార్టీశ్రేణుల్లో గుసగుసలు. ఈ నేపథ్యంలో తిరుపతిలో టిడిపి పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యిందనేది చర్చమొదలైంది. అధికార పార్టీలో ఉన్నప్పటికీ ఇక్కడి నాయకులకు పరపతి లేదని, కార్యకర్తల పనులు కావడంలేదనే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైసిపి పాలనలో అష్టకష్టాలు పడ్డ నాయకులు, కార్యకర్తల ముఖంలో సంతోషం కనిపిం చడం లేదు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఉన్నవారిని అధికారులు పట్టించుకోవడం లేదు. పార్ల మెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ఇటు తిరుపతిలో అటు నెల్లూరులో అన్నట్టు ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. కేంద్ర మాజీ మంత్రి అయిన ఆమె స్థాయిలో పని చేయడం లేదంటున్నారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి సి.దివాకర్‌రెడ్డి తుడా చైర్మన్, టిటిడి ఎక్స్ అఫిషి యో సభ్యుడుగా ఉన్నందున ఎవరికి అందుబాటులో ఉండటం లేదంటు న్నారు. అవకాశం ఉన్న ఆయనను కలిసి సమస్య విన్నవిస్తే కనీసం పట్టించుకునే స్థాయిలో లేడనేది బలమైన విమర్శలు. ఇక నియోజక వర్గ ఇన్‌చార్జి జె బి శ్రీనివాస్ వద్దకు ఒక వర్గం వెళ్ళడం లేదు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పూర్తిగా ఒక వర్గం మనిషిగా మారి పోయాడనేవిమర్శలు ఉన్నాయి.ఇదే సమయంలో అధిష్ఠానం కూడా తిరుపతి నాయకులను పెద్దగా పట్టించుకోవడం లేదని అంటున్నారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కనీసం సమయం కూడా కేటాయించడం లేదంటున్నారు. వైసిపి నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి, ఎంపి గురుమూర్తి ప్రభుత్వంపై, సిఎం చంద్రబాబు,మంత్రి నారాలోకేశ్‌పై చేస్తున్న విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టే నాయకుడు ఒకరు కూడా కనిపించడం లేదనేది ప్రస్ఫుటం అవుతోంది. ఇదిలా ఉండగా నగరంలో ఉన్న సీనియర్ నాయకులలో ఎక్కువ మందిలో అసంతృప్తి కనిపిస్తోంది. ఈ నేపద్యంలో రెండు మూడు నెలల్లో జరుగనున్న కార్పొరేషన్ ఎన్నికలు టిడిపికి కత్తిమీద సాము కానున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్ఠానం తగిన చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# సర్వాంగ సుందరం కుమారస్వామి ఆలయం

-ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలంకరణ
-నేడు భరణి, ఆడికృతిక ఉత్సవాలు



కుమారస్వామి ఆలయాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దిన దృశ్యం

శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామిని భరణి సందర్భంగా బుధవారం సాయంత్రం చుట్టుపక్కల గ్రామాల నుంచి పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఓ మోస్తరుగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు తిరుత్తణికి బయలుదేరి వెళ్ళారు. సామాన్య ప్రజలు పూజలు,అభిషేకాలు జరిపించుకున్నారు. భరణి ప్రారంభం కాగానే ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, ఆలయ ఇఓ బికె వెంకటేశులు, చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ సూచనలతో వచ్చిన భక్తులు విఘ్నాలు లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేపట్టారు. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో తమిళ పండుగలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ పట్టణంలో సుమారు 10 నుంచి 15వేల మంది తమిళులు నివాసముంటున్నారు. బుధవారం ఆడికృత్తిక భరణి సందర్భంగా ఆలయాన్ని చక్కగా మామిడి తోరణాలు,అరటి చెట్లతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నా రు. ఇంజనీరింగ్ విభాగం ఇఇ శ్రీనివాసులు రాజు, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, శానిటరీని కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అమలు చేస్తున్నారు. ఆలయం వద్ద పూర్తి బాధ్యతను ఎఇఓ హేమామాలిని, ఇఇ శ్రీనివాసులు రాజు, సూపరింటెండెంట్ శ్రీహరి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి కోనేరు వద్ద బాధ్యతలు అప్పగించారు. కాగా ఉత్సవాల పర్యవేక్షణకు హరియాదవ్, వెంకటస్వామి, నాగభూషణం యాదవ్, సుబ్రమణ్యం తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే

**– ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం**
**– 73లక్షలతో సిసి రోడ్ల నిర్మాణంకు భూమిపూజ**



**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి సిఎం చంద్ర బాబునాయుడు తోనే సాధ్యమని ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం మండలం లోని ఉర్ల ఓబనపల్లి పంచాయతీ జోడివంక గ్రామంలో 28లక్షలు, కంగుంది పంచాయతీ నక్కల గుట్ట గ్రామంలో 45లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తున్న ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. గత వైకాపా పాలనలో రోడ్లపై ఏర్పడ్డ గుంతలకు తట్టమట్టి వేసే వారు కూడా కరువయ్యారన్నారు. అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబుకు రెండు కళ్లు అన్నారు. ప్రజలు కూడా తమకు మేలు చేస్తున్న సిఎం చంద్రబాబును మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్లు హైదర్ వలీ, శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్, కో క్లస్టర్ ఇన్‌చార్జ్ వేడి, రెస్కో డైరెక్టర్ మురళి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**– ద్రవిడ వర్సిటీ వి.సి. ఆచార్య మల్లయ్య**




**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త:** విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ద్రవిడ వర్సిటీ ఉప కులపతి ఆచార్య ఎం.సి. మల్లయ్య సూచించారు. బుధవారం వర్సిటీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా వి.సి. మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావంతో ముందుకుసాగాలన్నారు. క్రమశిక్షణ అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. వర్సిటీలో ఎన్ఎస్ఎస్‌లో చేరే విద్యార్థులకు రెండు క్రెడిట్‌లు పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వి.సి. స్వయంగా పిచ్చి మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, డీన్ ఆచార్య యశోద, యుజి కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య విజయవర్ధిని, కోఆర్డినేటర్ హర్షవర్ధన్, పిఒలు డాక్టర్ సరస్వతి, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ హేమలత, డాక్టర్ శైలమ్మ, డాక్టర్ వరదరాజులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు చక్కటి ఆరోగ్యం

**– కెసి హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ మంజునాథ్**



**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పిల్లలకు తల్లిపాలతోనే చక్కటి ఆరోగ్యం సాధ్యమవుతుందని కుప్పం కెసి హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్యకృష్ణ, డాక్టర్ శిల్ప, డాక్టర్ స్రవంతి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ తల్లిపాల దినోత్సవాన్ని కెసి స్కూల్ ఆఫ్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధ్వర్యంలో మిట్టపల్లి సబ్‌సెంటర్, కెసి హాస్పిటల్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యత, ముర్రుపాలు పట్టడం, పిల్లలకు ఆర్నెల్లపాటు పూర్తిగా తల్లిపాలు అందించడం, తల్లిపాలు పట్టించే విధానం, శిశుసంరక్షణ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భావ్య, డాక్టర్ కొండారెడ్డి, డాక్టర్ రూప్‌కుమార్, ప్రిన్సిపాల్ శుభసెల్వి, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూలత పెరగాలి

**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మరింత సానుకూలత పెరిగేలా నేతలు, కార్యకర్తలు పనిచేయాలని ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. కంగుంది గ్రామంలో యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్ అధ్యక్షతన జరిగిన యూనిట్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. అర్హులకు పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి చర్చించారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, పంచాయతీ అధ్యక్షుడు షరీఫ్, బూత్ ఇన్‌చార్జ్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి సిఎం చంద్రబాబుకే సాధ్యం

**– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి**



**శాంతిపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే సత్తా సిఎం చంద్ర బాబునాయుడుకే ఉందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోన్నేగానిపల్లిలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో పార్టీ పతాకావిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డిసిఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వాటిలో అమలైన పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందించారు. అలాగే గుండిశెట్టిపల్లి, ఎంకెపురం,మఠం, శాంతిపల్లి, దండికుప్పం గ్రామాల్లో సైతం ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని నాయకులు బృందాలుగా విడిపోయి ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంచారు. ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. సిఎం చంద్రబాబును మరింత ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు రాజేంద్ర, బాలు, చంద్ర, గిరి, మంజునాథ్, హరినాథరెడ్డి, శివప్ప, విజయకుమార్, మురళి, సుగుణమ్మ, వేదశ్రీ, శ్యామలమ్మ, హేమ, రూప, మాజీ జడ్పీటిసి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## బి.కొత్తూరులో తాగునీటి సమస్య పరిష్కారం

**శాంతిపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



మండలంలోని అనికెర పంచాయతీ బ్రాహ్మణ కొత్తూరు గ్రామంలో మంచినీటి సమస్యను ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ పరిష్కరించారు. గ్రామంలో గతంలో వేసిన పైపులైన్ శిథిలావస్థకు చేరింది. దీంతో గ్రామస్తులు ఫిర్యాదు చేయగా ఎంపిడిఒ క్షేత్రస్థాయిలో పరిశీలించి 2.50లక్షలతో నూతనంగా పైపులైను వేసి నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిడిఒ వనిత, నేతలు మునిరత్నం, రమేష్‌రెడ్డి, రమణప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**రామకుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో నేతలు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి సూచించారు. బుధవారం మణీంద్రం, బందార్లపల్లిలో జరిగిన యూనిట్ సమావేశాల్లో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి తప్పక వివరించాలని కోరారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. నాయకులు తప్పుచేస్తే సహించేది లేదన్నారు. పార్టీ బలోపేతంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమావేశంలో నేతలు మంజునాథరెడ్డి, రఘురెడ్డి, మునిరెడ్డి, శ్రీనాథరెడ్డి, పెరుమాళ్, గంట్లరెడ్డి, రామకృష్ణప్ప, టివి రవి, రామలింగారెడ్డి, జ్ఞానశేఖరరెడ్డి, అవినాష్‌రెడ్డి, నియాజ్, కోదండరెడ్డి, ఆలీ, రాఘవ్వ, నిసార్, చాంద్‌బాషా, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం, ఆనందప్ప, భాస్కర్, గిరి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో చిత్తూరు డిసిసిబికి...

**ఉత్తమ బ్యాంకింగ్ అవార్డు**



**చిత్తూరు, ఆగస్టు 5 ప్రభా** చిత్తూరు కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి)కి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బ్యాంకింగ్ అవార్డును అందుకుంది. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం అప్కాబ్ 63వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో సహకార శాఖ రిజిస్ట్రార్, కమీషనర్ అహ్మద్‌బాబు, అప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు, ఎండీ ఆర్‌వి రామకృష్ణలు రాష్ట్ర స్థాయిలో సహకార బ్యాంకుల పనితీరును వివిధ ప్రమాణాల ఆధారంగా సమీక్షించి చిత్తూరు డిసిసిబికి ఉత్తమ బ్యాంకింగ్ అవార్డును ప్రకటించారు. ఈ మేరకు సహకార శాఖ రిజిస్ట్రార్, కమీషనర్ అహ్మద్‌బాబు, అప్కాబ్ ఛైర్మన్ వీరాంజనేయులు, ఎండీ ఆర్‌వి రామకృష్ణల చేతుల మీదుగా చిత్తూరు డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, సిఇఓ శంకర్‌బాబులు ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుతో పాటు చిత్తూరు డిసిసిబికి రూ.2 లక్షల నగదు పురస్కారంను అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 డిసిసిబిలు వుండగా ఓవరాల్ పెర్ఫార్మెన్స్ విభాగం కింద రుణ వితరణ, రుణ సేకరణ, ఎన్పీఎ శాతం తగ్గింపు, డిపాజిట్ల సేకరణ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఈ అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా 63వ ఫౌండేషన్ డే పురస్కరించుకుని చిత్తూరు డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డిని అప్కాబ్ ఎండి ఆర్‌వి రామకృష్ణ మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు పాలకవర్గం, అధికారులు, ఉద్యోగులు, సహకార సంఘాలు, ఖాతాదారుల సమిష్టి కృషికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బ్యాంకింగ్ అవార్డు లభించిందన్నారు. చిత్తూరు డిసిసిబి రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ఖాతాదారులకు మరింత మెరుగైన పారదర్శకమైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి బ్యాంకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. బ్యాంకుకు ఉత్తమ అవార్డు దక్కడానికి కృషి చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బందికి ఈ పురస్కరంను అంకితం చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు సిఇఓ శంకర్‌బాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత వినియోగం, డిజిటల్ బ్యాంకింగ్ సేవల విస్తరణ, వేగవంతమైన రుణాల మంజూరు, సమర్థవంతమైన వసూళ్ళు, ఆర్థిక క్రమశిక్షణ, వినియోగదారుల విశ్వాసమే ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు దక్కడానికి ప్రధాన కారణమన్నారు. సహకార బ్యాంకింగ్ రంగంలో చిత్తూరు డిసిసిబి ఆదర్శంగా నిలిచేవిధంగా భవిష్యత్తులో మరిన్ని సేవలు విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

## పక్కాగా వంద శాతం వాక్సినేషన్

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి**



**చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:** హెచ్‌పివి వాక్సినేషన్ కార్యక్రమంలో కొన్ని పిహెచ్‌సిలు వెనుకబడి వున్నాయని, జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు హెచ్‌పివి వాక్సినేషన్‌లో వంద శాతం సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి అన్నారు. డిఎంహెచ్‌ఓ కార్యాలయం లోని డిఎంహెచ్‌ఓ ఛాంబర్ నుండి బుధవారం డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు భౌతికరూపంలో ఇస్తున్న ఇఎస్ఆర్ సర్వీసు లిస్టులను ఇకపై పూర్తిగా డిజిటల్ రూపంలో నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రతి ఎఎన్ఎం ప్రతి రోజు తప్పనిసరిగా ఎలిజిబుల్ కపుల్, గర్భిణీ మహిళ లేదా చిన్నారుల రిజిస్ట్రేషన్‌లో కనీసం ఒక నమోదు చేయాలని సూచించారు. అలాగే ప్రతి పిహెచ్‌సి ఆవరణలో పారిశుధ్యం పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంజీవని కెసిడి ఆపరేషన్ల క్రమ తప్పకుండా నిర్వహిస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఎన్‌సిడి స్క్రీనింగ్ లక్ష్యా లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్,డాక్టర్ ప్రవీణ,డాక్టర్అనిల్‌కుమార్,డాక్టర్ గిరి, డాక్టర్ నవీన్‌తేజ్ రాయ్, డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ కార్యక్రమాలపై యువతకు అవగాహన

**– కలెక్టర్ సుమిత్‌కుమార్**



**చిత్తూరుహెల్త్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మై భారత్ కార్యక్రమాలపై యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మై భారత్ కార్యక్రమం ద్వారా కేంద్రం ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి కళాశాలల స్థాయి వరకు విస్తృతంగా తీసుకెళ్ళి ప్రతి యువతకు చేరువ చేయాలని అధికారులను సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలంటే వారికి సరైన అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛంధ సేవా అవకాశాలు కల్పించడం ఎంతో అవసరం అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో విధులు నిర్వర్తించి మైభారత్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 2026-27 సంవత్సరానికి మై భారత్ వార్షిక కార్యాచరణ ప్రణాళికపై సమగ్రంగా చర్చించారు. యువజన సాధికారత, నైపుణ్యాభివృద్ధి, స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ శిక్షణలు, ఆరోగ్య అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్, మైభారత్ ప్రోగ్రాం సూపర్‌వైజర్ శ్రీనివాసులు, మై భారత్ జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యులు హరీష్ కల్యాకుంట, వివిధ జిల్లా శాఖల అధికారులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపారు.

## ఉద్యోగుల ఖాతాల్లో ఉపాధి నిధులు జమ

**– గుడిపాల మండలంలో ఉపాధి పథకంలో భారీగా అక్రమాలు**
**– ప్రభుత్వ ఉద్యోగులకు జాబ్ కార్డులు జారీ**



**గుడిపాల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళకుండా స్థానికంగా వారికి ఉపాధి కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విబిజీ రామ్‌జీ పథకం గుడిపాల మండలంలో నవ్వుల పాలైంది. కూలీ పనులు చేసిన వారి బ్యాంకు ఖాతాల్లో కూలీ డబ్బుల జమ కావాల్సి వుండగా ఈ మండలంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి బ్యాంకు ఖాతాల్లో ఉపాధి పనుల నిధులు జమ కావడంతో ఈ మండలంలో ఉపాధి పనుల్లో అక్రమాలు ఏ మేరకు జరుగుతున్నాయనేది స్పష్టమవుతుంది. ఉద్యోగుల పేర్లతో జాబ్ కార్డులు నమోదు చేయడంతో మండల ఉపాధి విభాగంలో కీలకంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పాత్ర వున్నట్లు ప్రస్తుతం ఆరోపణలు మిన్నంటుతున్నాయి. మండల పరిధిలోని గట్రాళ్ళపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పథకంలో భారీ అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్టీసీ కండెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగితో పాటు వైద్య ఆరోగ్యశాఖలో ఎఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగినిల పేరిట జాబ్ కార్డులు మంజూరు చేసి వారి ఖాతాల్లో గత రెండేళ్ళుగా నిధులు జమ చేస్తున్నట్లు ప్రస్తుతం తేలింది. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు సైతం ఉపాధి నిధులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయితే తమపై చర్యలు తీసుకుంటారని తెలిసినా గత కొంతకాలంగా ఈ విషయం ఎవరికి తెలియకుండా ఉపాధి పనుల్లో తాము పాల్గొని పని చేసనిట్లు, తాము చేసిన పనులకు డబ్బులు వచ్చినట్లు భావించి వారు బ్యాంకు ఖాతాల నుండి డ్రా చేసుకుని ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఉపాధి కార్యాలయ సిబ్బందితో పాటు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ కీలకపాత్ర పోషించినట్లు సమాచారం. ఈ విషయం వెలుగులోకి రావడంతో గట్రాళ్ళమిట్ట గ్రామంకు చెందిన ఉపాధి కూలీలు ప్రభుత్వ ఉద్యోగులుగా చెలామణి అవుతున్న కొంతమంది జాబ్ కార్డులు మంజూరు చేసుకుని గ్రామ పరిధిలో ఎలాంటి ఉపాధి పనులకు హాజరు కాకపోయినా వీరి బ్యాంకు ఖాతాల్లో ప్రతి వారం ఉపాధి నిధులు జమ అవుతున్నాయని ఎంపిడిఓ శిరీషను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన ఎంపిడిఓ ఈ వ్యవహారంపై విచారణ చేపట్టారు.

## ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థికి...

**సైకిల్ బహుకరణ**

**రామకుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



స్థానిక కెంపసముద్రం జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి చరణ్‌కు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఇ - సైకిల్‌ను అందించారు. ఈసందర్భంగా చరణ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో నేతలు గంట్లరెడ్డి, శంకరప్ప, బాలు, వెంకటరమణ, ఉపాధ్యాయులు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,**

## వైసిపి నేత స్థలానికి మున్సిపాల్టీ నోటీసులు

**–కమీషనర్‌తో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ భేటీ**



**పలమనేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పలమనేరు అర్బన్ వైసిపి ఇన్‌చార్జి హేమంత్‌కుమార్‌రెడ్డికి చెందిన స్థలంపై మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ స్థలం మున్సిపాల్టీకి చెందినదని వెంటనే స్వాధీనం చేసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు. దీనిపై పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార బలంతో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతూ వైసిపి నేతల ఆస్థులను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమీషనర్ లోకేష్‌వర్మను కలిసి పూర్వాపరాలు వివరించారు. హేమంత్‌కుమార్‌రెడ్డి మిలటరీ సర్వీస్ ఉద్యోగిగా ఉంటూ 10 ఏళ్ళ క్రితం రిటైర్డ్ అయ్యారని తెలిపారు. ఈయన చేసిన సేవలుకు గుర్తింపుగా ప్రభుత్వం పలమనేరు పట్టణంలోని బసవన్న గుడి ఎదురుగా కొంత స్థలం ఇవ్వగా మరికొంత స్థలం డబ్బు పెట్టి కొనుకున్నాడని తెలిపారు. ఈ స్థలంలో మోల్డింగ్ భవనం నిర్మించుకొని వ్యాపారం చేసుకుంటున్నాడని తెలిపారు. ఏడాదికి దాదాపు రూ.50 వేలు పైగా ట్యాక్సు చెల్లిస్తున్నారని వివరించారు. ఐతే గతంలో కమీషనర్‌గా పనిచేసిన ఎంవి రమణారెడ్డిచే ఈ స్థలంపై నోటీసులు ఇవ్వాలని ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చారని ఇందుకు అప్పటి కమీషనర్ నిరాకరించడంతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళే విధంగా చర్యలు తీసుకున్నారని అనంతరం కొత్త కమీషనర్‌గా లోకేష్‌వర్మ పదవీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ఇందులో భాగంగా హేమంత్‌కుమార్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారని వివరించారు. కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని అధికార పార్టీ నాయకులు ఒత్తిడికి లొంగవద్దని వెంకటేగౌడ కమీషనర్‌కు వివరించారు. హేమంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ స్థలం తన కష్టార్జితమని తన ప్రాణం పోయినా వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యదర్శి మొగసాల క్రిష్ణమూర్తి, బైరెడ్డిపల్లె ఎంపిపి మొగసాల రెడ్డెప్ప, నాయకులు చెంగారెడ్డి, బాలాజీనాయుడు, గోవిందరెడ్డి, సోమచంద్రారెడ్డి, శ్యామ్, కమాల్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో ఇంటింటికీ తెలుగుదేశం



**పలమనేరు ఆగస్టు 5 ప్రభాతవార్త:** పలమనేరు మున్సిపాల్టీ పరిధిలో తెలుగుదేశం నాయకులు బుధవారం పాతపేటలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు వివరించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసిపి నాయకులు కల్లి బొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ కూటమి పార్టీలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు, నాయకులు ఆర్‌వి బాలాజీ, బిఆర్ కుమార్, ఖాజా, గిరిధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఆలయాలు దత్తత తీసుకున్న మురుగన్

**పలమనేరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



పలమనేరు మున్సిపాల్టీ పరిధిలోని గంటావూరు బిసి కాలనీ గంగమ్మ గుడి ఛైర్మన్, సేవారత్న డా.మురుగన్ మరో సారి తన సేవా గుణం చాటుకున్నారు. 6 డాక్టరేట్ అవార్డులు, 9 సామాజిక సేవా అవార్డులు పొందిన ఈయన మరో సారి తన సామాజిక సేవా గుణం చాటుకున్నారు. గంగవరం మండలం పత్తికొండలో శిథిలావస్థలో వున్న కాళ భైరేశ్వరస్వామి గుడి జీర్ణోద్ధరణ చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే దిగువ గొర్రెలదొడ్డి, టిఎన్ కుప్పంలో శిథిలావస్థలో వున్న గుడులను పునర్మిణపనులు చేపడతానని తెలిపారు, బుధవారం ఆ గ్రామాలను సందర్శించిన ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. పూల మాలలతో సత్కరించి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

## రేపు కూసూరులో ఆడికృతిక ఉత్సవాలు

**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కూసూరు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం పెరిపల్లంలో వెలసిన శ్రీ బాలసుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆడికృతిక ఉత్సవాలు ఈనెల 7వతేది నిర్వహిస్తున్నట్లు ఆలయ సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఆరోజు ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 6గంటల వరకు భక్తులచే కావడుల చెల్లింపు కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12గంటలనుంచి భక్తులకు భారీ ఎత్తున అన్నదానం జరపున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## టెట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఇఓ

**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో బుధవారం నుంచి మొదలైన టీచర్స్ ఎంట్రెన్స్ టెస్ట్(టెట్) జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. టెట్ పరీక్షలకు కుప్పంలో ద్రవిడ వర్సిటీ, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లను పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అనంతరం డిఇఓ మండలంలోని నడిమూరు ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యాబోధనపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.



## జీవితంపై విరక్తి కలిగి వ్యక్తి ఆత్మహత్య!

**బైరెడ్డిపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం గ్రామపంచాయతీ కేంద్రంలో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంకటాచలం శెట్టి కుమారుడు కృష్ణ మూర్తి (55) తన స్వగృహంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పెళ్లి చేసుకోని ఇతను మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. పోలీసు వారు సంఘటనా స్థలానికిచేరుకునిభౌతికకాయాన్నిపోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వఆసుపత్రికితరలించికేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికై సర్వసభ్య సమావేశం

**బైరెడ్డిపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



బైరెడ్డిపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు సమావేశమై మండల సమస్యల గురించి చర్చించడం జరిగినది ఎంపిటిసి ఎంపీపీ ల పదవీ కాలం పూర్తి కావడంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఆనంద్ బాబు ఎంపీపీ మొగసాల రెడ్డప్ప జెడ్పిటిసి తదితర శాఖధిపతులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు

**యాదమరి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



రైతులు వాతావరణ పరిస్థితులను అనుగుణంగా పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి దీప పేర్కొన్నారు. కోణాపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి దీప ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం వల్ల కలిగే నష్టాలను ఎదుర్కొండానికి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు వర్షాల కోసం వేచి చూడకుండా ముందస్తు వర్షాధార విత్తనాలు విత్తడంపై, పిఎండిఎస్ పంటలకు పెల్లెటైజేషన్ చేయడంపై, అలాగే వర్షాధార పంటలు ఎండ బెట్టే పరిస్థితుల్లో వాడిపోకుండా 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణంను పిచికారి చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌రబ్బీ, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జ్ తదితరులు పాల్గొన్నారు.



# ఊబకాయం ఉలికిపాటు !

మార్కెట్లలో విరివిగా లభించే ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో అధిక కార్బోహైడ్రేట్లు, అనారోగ్యకర మైన కొవ్వులు, శుద్ధి చేసిన చక్కెరలు ఉంటాయి. వీటితో కడుపు నిండాయాన్న నిండిన విషయాన్ని హెచ్చరించే లక్షణం అసలే లేదు. దీని ఫలితంగా ఊబకాయం, ఫ్యాటీ లివర్, మధుమేహం వంటి సమస్యలు పిల్లల్లో ఊబకాయం 15 నుంచి 18 శాతం వరకు పెరిగిందని ఐసీఎంఆర్, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గణాంకాలు చెబుతున్నాయి. గర్భధారణ సమయంలో తల్లి అధిక బరువుతో ఉండటం, పిల్లలపై చదువుల ఒత్తిడి, పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడం వంటి కారణాల వల్ల వారు కౌమార దశలోనే జీవక్రియ సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు. ఊబకాయాన్ని ఒక బహుళఅవయవ జీవక్రియ సమస్యగా గుర్తించి, దానికి సమగ్రమైన చికిత్స అందించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరగడం, శారీరక శ్రమ లేని జీవనశైలి కారణంగా ప్రజల జీవక్రియల (మెటబాలిక్) ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఏఐజీ (ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ) ఏఐజీ సెంటర్ ఫర్ ఒబెసిటీ అండ్ మెటబాలిక్ థెరపీ డైరెక్టర్ డాక్టర్ కపాల హెచ్చరించారు. స్థూలకాయాన్ని కేవలం బరువు పెరగడంగా మాత్రమే కాకుండా, తల నుంచి కాలి వరకు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేసే ఒక సంక్లిష్టమైన జీవక్రియ వ్యాధిగా పరిగణించాలని ఆయన సూచించారు. శాకాహారులు, ధూమపానం, మద్యపాన అలవాట్లు లేని వారిలో కూడా ఈ జీవక్రియ రుగ్మతలు కనిపిస్తున్నాయని, దీనికి ఆహార మార్పులు, వ్యాయామం లేకపోవడం , ఒత్తిడి ప్రధాన కారణాలని స్పష్టం చేశారు.

# పాలే తల్లికి మేలు



తల్లి పాలు తాగడం వల్ల పాపాయికే కాదు.. పాలిచ్చే తల్లికీ ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. అవేంటంటే..

★ బిడ్డ రొమ్ము పట్టినప్పుడు తల్లి మెదడు నుంచి సంకేతాలు వెలవడి..ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలవుతుంది.ఇది పాలు పడడానికే కాకుండా గర్భాశయం త్వరగా సంకోచించడానికీ దోహదం చేస్తుంది. దీంతో కాన్పు తర్వాత రక్తస్రావమూ తగ్గుతుంది. ఎందుకంటే మాతృ మరనాల్లో చాలావరకు రక్తస్రావం ఆగకపోవడమే ప్రధాన కారణమట. కాన్పు తర్వాత ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు.. వంటివి బిడ్డకు పాల్విడం వల్ల తగ్గుముఖం పడతాయి. బిడ్డకు పాలివ్వడం వల్ల ప్రెగ్నెన్సీలో పెరిగిన బరువు సైతం సులభంగా తగ్గే అవకాశం. ఉంటుందట. అదెలాగంటే. పాపాయికి పాలు పట్టే క్రమంలో తల్లి శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా ఖర్చువుతాయి. తద్వారా తల్లులు ఈజీగా బరువు తగ్గేయచ్చు. పాలు పట్టడం వల్ల తల్లి మధుమేహం, అధిక రక్తపోటు బారినపడే అవకాశం చాలావరకు తగ్గుతుంది. పాలివ్వడం వల్ల నిద్ర కూడా హాయిగా పడుతుంది. చక్కటి మానసిక ఆరోగ్యానికి భావోద్వేగాల నియంత్రణకూ ఈ ప్రక్రియ తోడ్పడుతుంది. బుజ్జాయికి పాలు పడుతున్నప్పుడు నెలసరి కాస్త ఆలస్యంగా వస్తుంది. తద్వారా ఆ వెంటనే గర్భం ధరించే అవకాశమూ చాలావరకు తగ్గుతుంది. బిడ్డకు పాలిచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ముప్పు తక్కువని.. గుండె జబ్బులు, ఎముకలు గుల్లబారే అవకాశం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

# 'టీ'తో తేలికగా..



సాధారణంగా బరువు తగ్గడానికి భోజనాన్ని తగ్గించడమో, వ్యాయామం చేయడమో చేస్తుంటాం. కానీ, ఈ మధ్య కొన్నిరకాల టీలు తాగితే కూడా వెయిట్ తగ్గొచ్చనే ప్రచారం పెరిగింది. అయితే ఇది పూర్తిగా నిజం కాదంటారు నిపుణులు. సాధారణంగా భోజనానికి ముందో, తరవాతో ద్రవ పదార్థాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల మనం తినాలనుకున్న ఆహార పరిమాణం తగ్గుతుంది. ఇలా కొన్ని రోజులు చేస్తే కొంత బరువు తగ్గినట్లే కనిపిస్తుంది. కానీ, శరీరంలోని కొవ్వు నిల్వలు కలిగినట్లు కాదట. అలానే, కౌచ్ గ్రాస్, బుచు, డాండలైన్, ఉర్సి, బ్రూమ్ వంటి కొన్ని రకాల టీలలోని పోషకాలు.. ఒంట్లోని అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకుపంపిస్తాయి. దీనివల్లా సన్నబడ్డామేమో అనిపిస్తుంది. అయితే, గ్రీన్, బ్లాక్, ఉలాంగ్ టీలలో ఉండేకొన్ని రకాల సమ్మేళనాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సాయపడతాయి. అయితే, తక్కువ కాలంలో బరువు తగ్గడానికి మాత్రం పనికిరావు. సమతులాహా రాన్ని తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, కనీసం రోజూ ఓ గంటైనా వ్యాయామం చేయడం వంటివి చేస్తూనే ఈ టీలు తాగితే ఆరోగ్యకరంగా బరువుని తగ్గించుకోవచ్చుట. ❑

# 'సొనలు వేరుగా ..



పొద్దున్నే బ్రెడ్ టోస్ట్, అనే ఆమ్లెట్, ఇలా ఏది చేయాలన్నా గుడ్లే కదా కావాలి. కానీ కేక్స్ లాంటి వాటిల్లో తెల్ల సొన వరకే అవసరం. అలాంటప్పుడు పచ్చసొనను చితకకుండా వేరుచేయడం కొంచెం కష్టమైన వ్యవహారమే. ఆ శ్రమను తగ్గించడానికే 'యోక్ సెపరేటర్' వచ్చింది. రెండు అరల టిఫన్ డబ్బాలా ఉంటుందీ పరికరం. పై డబ్బా మధ్యలో క్రాకర్ టూల్ ఉంది. కొనదేలి ఉన్న దాని మీద గుడ్డు పగలగొడితే చాలు తెల్లసొన కిందికి జారి, యోక్ మిగులుతుంది. ఇలా ఒక్కోసారి ఐదింటిని విడగొట్టవచ్చు. గుడ్లు ఉపయోగించే ప్రతి ఇంట్లో ఉండాల్సిన సాధనం ఇది.. ❑

# రాఘవేంద్రుని మహిమలు

దుర్మతి నామ సంవత్సరంలో .. ఫాల్గుణ శుద్ధ విదియనాడు రాఘవేంద్ర స్వామిగా సన్యాసాశ్రమం స్వీకరించారు.ఆ తరువాత ఆయన తన శిష్య బృందంతో కలిసి అనేక ప్రాంతాలలో పర్యటిం స్తున్నప్పుడు ఎదురైన ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపారు.



తన భక్తుడి కుమారుడు మామిడి రసం నింపిన గంగాళంలో పడి మరణించినప్పుడు, స్వామి మూల రాముడిని స్మరించి ఆ కుర్రవాడిని బతికిస్తారు. అలాగే ఎవరి సహాయ సహకా రాలు అందని ప్రదేశంలో తన భక్తుడి భార్య ప్రసవ వేదన అనుభవిస్తూ వుంటే .. ఆమెకి సుఖప్రసవం కలిగేలా చేస్తారు. ఇక పశువుల కాపరి అయిన వెంకన్నను ఆయన ఆశీర్వదించి తన అనుగ్రహ హస్తంతో 'దివాను'అయ్యేలా చేస్తారు.ఒక వ్యక్తి అహంభా వాన్ని సమూలంగా నశింపజే యడం కోసం .. ఆ గ్రామంలో యజ్ఞయాగాదులు జరిగేలా చూడటం కోసం 'రోకలి' చిగురించేలా చేస్తారు. తన శక్తిని పరీక్షి ం చాలనుకున్న నవాబుకు తగిన విధంగా సమాధానమిచ్చి, 'మంచాల' గ్రామాన్ని బహుమతిగా పొందుతారు. ఒక ప్రాంతంలోని ప్రజలంతా కరవు కాటకా లతో నానా బాధలు పడుతుంటారు. ఆ రాజు అభ్యర్థనమేరకు ఆ ప్రాంతంలో అడుగు పెట్టిన రాఘవేంద్ర స్వామి, వర్ష ధారలు కురిపించి కరవు కాటకాల నుంచి ప్రజలను

# వ్యథ బిడియం లోపమేమీ కాదు !

మా అమ్మాయి బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. కొంతకాలంగా చదువంటే భయపడుతోంది. కొత్తవారిని చూస్తే చాలా బిడియంగా ఉంటుంది. ఎవరితోనూ కలవదు. ఎవరైనా మాట్లాడితే బిగుసుకుపోయి ఒక్కోసారి మాట కూడా తడబడుతుంది. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో పెంచాం. ఇప్పుడు ఆమె ప్రవర్తన చూసి చాలా బాధగా ఉంది. పెళ్లి తర్వాత కూడా ఇలాంటి సమస్యలు వస్తాయేమోనని భయపడుతున్నాం. ఆమెకు ఎలా సహాయం చేయాలి? - ఒక సోదరి, విజయనగరం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు



జవాబు: అమ్మా, మీ కుమార్తె విషయంలో మీరు ఆందోళన చెందడం సహజమే. అయితే ముందుగా ఒక విషయం గుర్తుంచుకోండి. బిడియం, కొత్తవారితో మాట్లాడటానికి సంకోచించడం, చదువు పట్ల భయం వంటి లక్షణాలు కనిపిం చాయని వెంటనే ఆమె వ్యక్తిత్వంపై లేదా భవిష్యత్తుపై ప్రతికూల నిర్ణయానికి రావద్దు.మీరు వివరించిన లక్షణాలను బట్టి చూస్తే ఆమె సామాజిక ఆందోళన లేదా ఆత్మవిశ్వాస లోపంతో బాధపడుతూ ఉండే అవకాశం ఉంది. కొన్నిసార్లు పరీక్షల ఒత్తిడి, అపజయం భయం, ఇతరులతో పోల్చడం, పరిపూర్ణంగా ఉండాలనే ఒత్తిడి లేదా గతంలో ఎదురైన ఏదైనా చేదు అనుభవం కూడా దీనికి కారణం కావచ్చు.ముందుగా ఆమెను మందలించడం, ఇతర పిల్లలతో పోల్చడం లేదా "ఇలా ఉంటే జీవితంలో ఎలా రాణిస్తావు?" అనే మాటలు చెప్పడం మానేయాలి. అలాంటి వ్యాఖ్యలు సమస్యను మరింత పెంచే ప్రమాదం ఉంది. ఆమెతో ప్రతిరోజూ కొంత సమయం ప్రశాంతంగా గడపండి. ఆమె భావాలను విమర్శించ కుండా వినండి. కుటుంబ సభ్యులతో, బంధువులతో చిన్నచిన్న సంభాషణలు చేయడానికి మెల్లగా ప్రోత్సహించండి. ఒక్కసారిగా అందరి మధ్యకు వెళ్లమని ఒత్తిడి చేయకండి. ఆమె చేసిన చిన్న ప్రయత్నాన్నైనా అభినందించండి. అది ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. నిత్యం కొంత వ్యాయామం, యోగా, ధ్యానం, సరిపడా నిద్ర, సమతుల ఆహారం కూడా మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. చదువులో మార్కుల కంటే నేర్చుకునే ప్రక్రియపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించండి. మౌలిక అంశాలు నేర్చుకునేలా ప్రోత్సహించండి. అయితే ఈ లక్షణాలు చాలాకాలంగా కొనసాగుతున్నా, చదువుకు లేదా రోజువారీ జీవితానికి ఆటంకం కలిగిస్తున్నా ఆలస్యం చేయకుండా కౌన్సెలింగ్ సైకాలజిస్టును సంప్రదించడం మంచిది. అవసరమైతే సైకాలజికల్ అసెస్‌మెంట్ చేసి, కౌన్సెలింగ్ ద్వారా సమస్యను అధిగమించేలా మార్గనిర్దేశం చేస్తారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే మానసిక వైద్యుడి సలహా తీసుకోవాల్సి ఉంటుంది. బిడియం ఒక శాశ్వత లోపం కాదు. సరైన సమయంలో కుటుంబ సహకారం, ప్రోత్సాహం, కౌన్సెలింగ్ లభిస్తే చాలా మంది పూర్తిగా ఆత్మవిశ్వాసంతో సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. కాబట్టి ఆమె భవిష్యత్తు గురించి ఇప్పుడే భయపడకుండా, ప్రేమతో అండగా నిలవండి. అదే ఆమెకు గొప్ప బలం. ❑

# 'కరికాల' ఆసక్తిరేపిన టైటిల్ పోస్టర్



రెండు పార్టులుగా రాబోతోన్న 'కరికాల' 2027 జూలై 2న మొదటి చాప్టర్, 2027 అక్టోబర్ 28న రెండో చాప్టర్ 'శంబాల' బ్లాక్ బస్టర్ తరువాత దర్శకుడు యుగంధర్ ముని సందీప్ కిషన్‌తో ప్రకటించిన ప్రాజెక్ట్ మీద భారీ అంచనాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రకటన నుంచే ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తిం చింది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్‌ను రివీల్ చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.కరికాల అంటూ ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఈ పోస్టర్‌లో సందీప్ కిషన్ కనిపిస్తున్న తీరు చాలా కొత్తగా ఉంది. గుర్రంపై హీరో, చేతిలో ఖడ్గం, సింహాన్నే పరిగెత్తిస్తున్నట్టుగా ఆ రాజసం అన్నీ కూడా సినిమాపై ఉత్సుకతను పెంచేలా ఉన్నాయి. ఈ టైటిల్ పోస్టర్‌తో ఒక్కసారి అంచనాల్ని రెట్టింపు చేసేశారు. ఈ మూవీని రెండు పార్టులుగా మేకర్లు ప్లాన్ చేశారు. మొదటి చాప్టర్ 2027 జూలై 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, రెండో చాప్టర్ 2027 అక్టోబర్ 28న రానుంది. రెండు పార్టుల రిలీజ్ డేట్‌లను ఒకే సారి ప్రకటించడం చూస్తుంటే.. ఇది ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న స్థాయిని, ఆత్మవిశ్వాసాన్ని సూచిస్తున్నట్టుగా కనిపిస్తోంది.శంభాల విజయం తర్వాత, దర్శకుడు యుగంధర్ ముని, షైనింగ్ పిక్చర్స్ బృందం ఈ కరికాల ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు

# తెర

## 'కొరియన్ కనకరాజు' 7న విడుదల

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్, నవ్వులు పంచే వినోదంతో గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్‌ను అందిం చనుంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. . 'కొరియన్ కనకరాజు ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ... అందరికీ హాయ్. 'కొరియన్ కనకరాజుతో ఆగస్టు 7న థియేటర్లలో నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతోంది. డెఫినెట్‌గా మీరందరూ ఈ సినిమాను ఎంజాయ్ చేస్తారు. . తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది." మంతెన రామరాజు మాట్లాడుతూ.. 'కొరియన్ కనకరాజు టీమ్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నిశాంత్ మాట్లాడుతూ:వరుణ్ తేజ్



'తొలిప్రేమ సినిమా కోసం ఇక్కడికి వచ్చారు. ఆ సినిమా పెద్ద హిట్ అయింది. దానికంటే పెద్ద బ్లాక్‌బస్టర్‌గా 'కొరియన్ కనకరాజు' నిలవాలని కోరుకుంటున్నాను. తమన్ మాట్లాడుతూ: భీమవరం నాకు చాలా స్పెషల్. తొలిప్రేమ సినిమా కోసం ఇక్కడికి వచ్చాం. ఇప్పుడు మళ్లీ రావడం చాలా ఆనందంగా ఉంది. నల్గొండ గద్దర్ మాట్లాడుతూ: ఈ సినిమాలో ఒక మంచి పాట పాడే అవకాశం ఇచ్చినందుకు హీరో వరుణ్ తేజ్‌కి, సంగీత దర్శకుడు తమన్ కి, అలాగే మా నిర్మాతలకు ధన్యవాదాలు.

# 14న రిలీజ్ కాబోతోన్న విశాల్ 'మకుటం'



సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద 99వ ప్రాజెక్ట్‌గా విశాల్ హీరోగా, దర్శకుడిగా చేస్తున్న చిత్రం 'మకుటం'. స్వర్గీయ ఆర్‌బీ చౌదరి నిర్మాణంలో రాబోతోన్న ఈ మూవీలో అంజలి, దుషార విజయన్ హీరోయిన్లుగా నటిసు న్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటి వరకు వచ్చిన టీజర్, పాటలు అన్నీ కూడా అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. మ్యూజికల్ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్న ఈ తరుణంలో మేకర్లు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమాని ఆగస్టు 14న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించడమే కాకుండా.. ఆగస్టు 7న ట్రైలర్‌ను విడుదల చేస్తామని అప్డేట్ ఇచ్చారు. ఇప్పటికే విశాల్ 'మకుటం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. విశాల్ డిఫరెంట్ గెటప్స్‌లో కనిపిస్తుండటం.. పైగా దర్శకుడిగా మొదటి సినిమా అవ్వడం, జీవీ ప్రకాష్ ఇచ్చిన మ్యూజిక్ అందరినీ ఆకట్టుకోవడంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఇప్పుడు సినిమా రిలీజ్ డేట్‌ని కూడా ప్రకటించడంతో ప్రమోషన్స్‌లో మరింత స్పీడ్ పెంచేలా కనిపిస్తున్నారు.ఈ సినిమాకి రిచర్డ్ ఎం. నాథన్, అభినందన్ రామానుజం కెమెరామెన్లుగా, వి.తీ. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఇక ఈ మూవీని ఆగస్టు 14న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

# 'పళ్ళబురుసు'నుంచి 'ఇచ్చి పడేద్దాం' సాంగ్ రిలీజ్



ఇప్పటికే 'కొత్త సోకు' పాటతో ప్రేక్షకులను అలరించిన 'పళ్ళబురుసు' టీమ్, ఇప్పుడు మరో ఎనర్జిటిక్ సాంగ్ 'ఇచ్చి పడేద్దాం'ను విడుదల చేసింది. ఈసారి పెళ్లి వేడుకల సందడిని తెరపైకి తీసుకొస్తూ, దావత్, బారాత్ సంబరాలను ఫుల్ జోష్‌లో సెలబ్రేట్ చేసే పాటతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. "ఇచ్చి ఇచ్చి ఇచ్చి పడేద్దాం..." అనే క్యాచీ హుక్‌తో ప్రారంభమయ్యే ఈ పాట మొదటి వినికిడిలోనే ఫెస్టివల్ మూడ్‌ను క్రియేట్ చేస్తుంది. "దావత్ అయినా... బారాత్ అయినా..." అంటూ సాగే సాహిత్యం పెళ్లి వేడుకల్లోని ప్రతి ఆనంద క్షణాన్ని సెలబ్రేట్ చేస్తుంది. "ఎవడిది వాడికి ఇచ్చి పడేద్దాం" అనే రిఫ్రైన్ పాటకు మరింత ఎనర్జీని తీసుకొచ్చి, అందరినీ డ్యాన్స్ ఫ్లోర్‌పైకి తీసుకొచ్చేలా రూపొందింది. మనీషా ఈరబత్తిని, నితేష్ అహేర్ తమ ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. పవన్ సీహెచ్ అందించిన పెప్పీ ట్యూన్, క్యాచీ సాహిత్యం, ఉత్సాహభరితమైన బీట్స్ ఈ పాటను వెంటనే ఆకట్టుకునేలా చేశాయి.విష్ణు అందించిన కొరియోగ్రఫీ పెళ్లి వేడుకల సందడిని అద్భుతంగా ఆవిష్కరించింది. ఈ పాటలోని రిథమ్, ఫెస్టివ్ వైబ్ చూస్తే రాబోయే రోజుల్లో పెళ్లిళ్లు, వేడుకల్లో తప్పకుండా మారుమోగే సాంగ్‌గా నిలిచే అన్ని లక్షణాలు కనిపిస్తున్నాయి.ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహిస్తున్న 'పళ్ళబురుసు' చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్ యాద్మా, గోమతి రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# అ'పూర్వ'ం ఆపురూపం



తాను చదువుకున్న పాఠశాలకు నటుడు ధనుష్ విలువైన కానుక అందించాడు. చెన్నైలోని సాలిగ్రామంలో ఉన్న తాయ్ సత్య మెట్రిక్యులేషన్ పాఠశాలకు మూడు అంతస్తుల కొత్త భవనాన్ని నిర్మించి విరాళంగా ఇచ్చాడు. ఈ కొత్త భవనానికి 'ధనుష్ బ్లాక్' అని పేరు పెట్టడం విశేషం. ధనుష్ పదో తరగతి వరకు ఇదే పాఠశాలలో చదివాడు. ఇటీవల కొత్త భవనం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ధనుష్ తన స్కూల్ సహచరుడు, సినిమాటోగ్రాఫర్ కుమరన్‌తో కలిసి హాజరయ్యాడు. ఇద్దరూ 1999 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు. ఈ సందర్భంగా ధనుష్ తన ఉపాధ్యాయు లందరి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నాడు. వారితో కలిసి ఫొటోలు దిగాడు. ఆ దృశ్యాలు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి.

# 'చిరంజీవి' స్నీక్ పీక్ 28నరిలీజ్



కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా "చిరంజీవి". ఈ చిత్రంలో ఈశ్వరి రావు, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు."చిరంజీవి" సినిమా ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్ర స్నీక్ పీక్ ను మేకర్స్ రిలీజ్ చేశారు.

# 'హ్యాపీ జర్నీ' మెలోడీ సాంగ్ రిలీజ్



రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, మహిళల భావోద్వేగాలను ప్రధానంగా తీసుకుని రూపొందుతున్న చిత్రం 'హ్యాపీ జర్నీ ఏడు మంది మహిళల జీవితాల చుట్టూ తిరిగే ఈ కథలో అన్నపూర్ణమ్మ, ఆమని, యాంకర్ ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జీనీషా అలిశెట్టి, రూపా శ్రీనివాస్, సునైనా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. పృథ్వీ దండమూడి, వంశీ, రవి శివ తేజ పైల కీలక సహాయ పాత్రలను పోషించారు. గుత్తా ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ల పై బాలాజీ గుత్తా, కౌశిక్ రెడ్డి నిర్మిస్తున్న 'హ్యాపీ జర్నీ' చిత్రంతో అభిరామ్ నాయుడు దర్శకుడిగా పరిచయం అవుతుండగా, తరుణ్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫస్ట్ సింగిల్, టీజర్‌తో భారీ అంచనాలను రేకెత్తించిన చిత్ర బృందం, ఇప్పుడు సీతాకోకలా సాంగ్ విడుదల చేసింది. శేఖర్ చంద్ర అందించిన స్వరాలు హార్ట్ టచ్చింగ్ వున్నాయి. సురేష్ బానిసెట్టి రాసిన సాహిత్యం మీనింగ్ ఫుల్ గా వుంది. చిన్మయి శ్రీపాద వోకల్స్ మెస్మరైజింగ్‌గా వుందిమహిళలందరికీ తమకు ఎటువంటి బౌండరీలు లేవని గుర్తుచేసే ఈ పాట విన్నవెంటనే కనెక్ట్ అవుతుంది. పారిస్, మాంట్‌పెలియర్, ఇతర అందమైన యూరప్ ప్రాంతాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా, అద్భుతమైన విజువల్స్‌తో పాటు హృదయానికి దగ్గరైన భావోద్వేగాలను కూడా అందించబోతోంది. కథ విదేశీ నేపథ్యంలో సాగినా, అందులోని మనుషుల అనుబంధాలు, భావాలు ప్రతి ఒక్కరికీ దగ్గరగా అనిపించేలా ఉంటాయి

6-8pg8:6-8pg8.qxd 8/6/2026 12:13 AM Page 1



# ఎపికి భారీగా విదేశీ పెట్టుబడులు

**పార్లమెంటులో వెల్లడించిన కేంద్రం**

**ఆహారశుద్ధి, సిమెంట్ రంగాలకు క్యూకడుతున్న విదేశీ కంపెనీలు**

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు విదేశీ పెట్టుబడులు భారీగా వస్తున్నట్టు లోక్‌సభలో లెక్కలతో సహా కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. లోక్‌సభలో వైసీపీ ఎంపీ అడిగిన ప్రశ్నపై కేంద్రం వివరించింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కంటే కూటమి ప్రభుత్వ పాలనలో భారీగా విదేశీ పెట్టుబడులు పెరిగాయని కేంద్రం తేల్చిచెప్పింది. 2023 24 ఆర్థిక సంవత్సరంలో రూ.760 కోట్లుగా (92.13 మిలియన్ డాలర్లు) ఎఫ్‌డీఐలు ఉన్నాయని వెల్లడించింది. 2024- 25 నాటికి 233.14 మిలియన్ డాలర్ల విదేశీ ఈక్విటీ పెట్టుబడులు పెరిగాయని పేర్కొంది.2025 - 26 నాటికి ఏకంగా రూ.5,000 కోట్లకు పైగా (608.59 మిలియన్ డాలర్లు) ఎఫ్‌డీఐలు ఎగబాకినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వైసీపీ హయాంలో పారిశ్రామిక విధానాల్లో అనిశ్చితి వల్ల పెట్టుబడుల ప్రవాహం వెనకబడిందని చెప్పింది. 2025 - 26లో లోహ పరిశ్రమల రంగంలో అత్యధికంగా 250.67 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చినట్టు స్పష్టం చేసింది. ఆహార శుద్ధి రంగంలో 107.30 మిలియన్ డాలర్లు, సిమెంట్ ఉత్పత్తుల రంగంలో 99.90 మిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయని పేర్కొంది. సర్వీసెస్, ఆర్‌అండ్‌డీ పరిధిలోనూ 2025 26లో 59.96 మిలియన్ డాలర్ల పెట్టుబడులు నమోదైనట్లు వెల్లడించింది.కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన అనుకూల పారిశ్రామిక విధానాలు, ఖీఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడులు ఊపందుకున్నాయని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. వైసీపీ పాలన కంటే కూటమి హయాంలో ఎఫ్‌డీఐల రీసౌండింగ్ (గోత్... 92 మిలియన్ డాలర్ల నుంచి ఏకంగా 608 మిలియన్ డాలర్లకు విదేశీ పెట్టుబడులు చేరాయని వివరించింది. సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, వేగవంతమైన అనుమతులతో ఏపీ వైపు విదేశీ దిగ్గజ సంస్థలు క్యూ కడుతున్నాయని పేర్కొంది. లోహ, ఆహార శుద్ధి, సిమెంట్ రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చాయని కేంద్రం ప్రభుత్వం స్పష్టం చేసింది.



## హర్ముజ్‌ను తెరిచే ఉంచాం...సెంట్‌కామ్

**1000కిపైగా నౌకలు జలసంధిగుండా రవాణా**

**వాషింగ్టన్, ఆగస్టు 5:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రపంచంలోనే అత్యంత కీలకమైన ఇంధన రవాణా మార్గం హర్మూజ్ జలసంధిపై అమెరికా సైన్యం కీలక ప్రకటన చేసింది. జలసంధిని తాము పూర్తిగా మూసివేశామని ఇరాన్ చేస్తున్న ప్రచారాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఖండించింది. అంతర్జాతీయ నౌకల రాకపోకలకు ఈ మార్గం తెరిచే ఉందని, తమ బలగాల రక్షణలో వాణిజ్యం సజావుగా సాగుతోందని స్పష్టం చేసింది. మే నెల ఆరంభం నుంచి ఇప్పటివరకు తమ సైనిక బలగాలు 1,000కి పైగా వాణిజ్య నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటేందుకు సహాయపడ్డాయని సెంట్‌కామ్ వెల్లడించింది. వీటి ద్వారా ప్రపంచ అవసరాల కోసం సుమారు 50 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు రవాణా జరిగిందని తెలిపింది. ఇరాన్ రివాల్యూషనరీ గార్డ్స్‌కు అంతర్జాతీయ జలమార్గాలను మూసివేసే అధికారం లేదని తేల్చిచెప్పింది. ఒకవైపు జలసంధిలో స్వేచ్ఛా నౌకాయానానికి భరోసా ఇస్తూనే, మరోవైపు ఇరాన్ నౌకాశ్రయాలపై విధించిన ఆంక్షలను కఠినంగా అమలు చేస్తున్నట్లు అమెరికా పేర్కొంది. జులై చివరినాటికి నిబంధనలు ఉల్లంఘించిన 30 నౌకలను తమ నౌకాదళం దారి మళ్లించిందని, రెండింటిని అడ్డుకుందని తెలిపింది. అయితే, మానవతా సాయం కింద నిత్యావసరాలు, మందులు తీసుకెళ్తున్న 30 నౌకలను అనుమతించినట్లు వివరించింది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే మొత్తం ముడి చమురు, సహజ వాయువులో (ఎల్ఎన్‌జీ) దాదాపు 20 శాతం హర్మూజ్ జలసంధి గుండానే రవాణా అవుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ పెరుగుతున్న సైనిక ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీపై డీప్‌ఫేక్ విడియోలు తొలగించండి



**ముంబయి,ఆగస్టు 5:** ఈ20 పెట్రోల్ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని లక్ష్యంగా చేసుకుని పలువురు నెటిజన్‌లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెట్టడంపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కేంద్రమంత్రిని, ఆయన కుటుంబాన్ని ఇంధన వివాదంతో ముడిపెడుతున్న ఏఐ వీడియోలు, పోస్టులను వెంటనే తొలగించాలని మెటా, గూగుల్ సహా పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించింది. అది అత్యంత నీచమైన కంటెంట్ అని హైకోర్టు మండిపడింది. ఆన్‌లైన్‌లో ఇలాంటి పోస్టులకు చోటు ఉండకూడదని అభిప్రాయపడింది. బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించకుండానే ఇలాంటి నకిలీ పోస్టులను తొలగించడానికి ఏదైనా యంత్రాంగం ఉందా అని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను న్యాయస్థానం ఈ సందర్భంగా ప్రశ్నించింది. విస్తృతమైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పుడు తప్పుడు పోస్టులపై చర్యలు తీసుకునే యంత్రాంగం మాత్రం ఎందుకు లేదని కోర్టు నిలదీసింది. వ్యక్తుల పరువుకు భంగం కలిగించేలా ఉండే పోస్టులను స్వచ్ఛందంగా తొలగించాలని సూచించింది. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ధి పొందుతోందంటూ కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని గడ్కరీ ఇటీవల తెలిపారు. దీనిపై ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు పెడుతున్నారని పేర్కొంటూ ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తన పరువుకు భంగం కలిగించినందుకుగానూ రూ.11 కోట్ల నష్టపరిహారం కోరారు. ఇథనాల్‌బ్లెండింగ్ కార్యక్రమం పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇందులో తనకు వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధం లేదని గడ్కరీ స్పష్టంచేశారు.

## యుపిఐ ఛార్జీలు ఎవరో ఒకరు భరించాల్సిందే!

**ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**

**ముంబయి, ఆగస్టు 5:** యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అంశంపై ఇప్పుడే నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే దాని నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనని, ఆ భారం నేరుగా సాధారణ వినియోగదారులపైనే పడుతుందని ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐపై ఎండీఆర్ అంశం ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ప్రభుత్వం చట్ట సవరణ ప్రక్రియలో ఉందని, తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు. వ్యవస్థ నిర్వహణకు ఖర్చు తప్పదు. ఆ ఖర్చును ఎవరో ఒకరు చెల్లించాల్సి ఉంటుంది. కానీ అది సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేం. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థలోనే ఆ వ్యయం భరించే అవకాశం కూడా ఉంటుంద్ది అని మల్హోత్రా వివరించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్' చట్ట సవరణ బిల్లు ద్వారా యూపీఐ, రూపే వంటి డిజిటల్ చెల్లింపులపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశానికి చట్టపరమైన వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నోటిపై చేసిన డిజిటల్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు లేదా చెల్లింపు సేవల సంస్థలు ఎండీఆర్ వసూలు చేయలేవు. ప్రతిపాదిత సవరణ అమల్లోకి వస్తే ఏ చెల్లింపు విధానాలకు ఛార్జీలు ఉండాలి, వేటికి మినహాయింపు ఇవ్వాలి అనే విషయాన్ని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే అవకాశం ఉంటుంది. అయితే రోజువారీ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. రూ.2,000కు పైబడిన వ్యాపార చెల్లింపులపై మాత్రమే ఎండీఆర్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారని, పాలు, కూరగాయలు, కిరాణా వంటి చిన్న మొత్తాల యూపీఐ చెల్లింపులు యథాతథంగా ఉచితంగానే కొనసాగే అవకాశముందని తెలిపాయి. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండీఆర్ అమల్లో ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో ఆ వ్యయాన్ని వ్యాపారులే భరిస్తున్నారు. యూపీఐ విషయంలో కూడా తుది విధానం ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఆర్‌బీఐ కూడా ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రతిపాదనను ప్రకటించలేదని గవర్నర్ స్పష్టం చేశారు.

# నెలాఖరులోగా రెండో వంతెనపై రాకపోకలు పునరుద్ధరణ

**వరద కోతకు చెక్.. రిటైనింగ్ వాల్ నిర్మాణం**

**నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**ఎపి-ఛత్తీస్‌గఢ్-ఒడిశా ప్రయాణాలకు ఊరట**

**భద్రాచలం, ఆగస్టు 5(ప్రభాతవార్త):** భద్రాచలం గోదావరిపై నిర్మించిన రెండో వంతెనపై ఈ నెలాఖరులోగా రాకపోకలను పునరుద్ధరిస్తామని తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, చేనేతజౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత వరదల్లో దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డు వద్ద జరుగుతున్న పునర్నిర్మాణ పనులను బుధవారం పరిశీలించిన ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి దేశ విదేశాల నుంచి ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పుష్కరాలు, శ్రీరామనవమి కల్యాణ మహోత్సవాల వంటి సందర్భాల్లో లక్షలాది మంది భక్తులు తరలివస్తారని అన్నారు. ఒకే వంతెనపై ట్రాఫిక్ భారాన్ని తగ్గించేందుకు రెండో వంతెన నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు.2015 గోదావరి పుష్కరాల సందర్భంగా ఏర్పడిన తీవ్ర ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని అమరావతి-జగదల్పూర్ జాతీయ రహదారిలో భాగంగా భద్రాచలం వద్ద రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నత్తనడకన సాగాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.గత వరదల్లో అప్రోచ్ రోడ్డు కోతకు గురికావడంతో ప్రస్తుతం శాశ్వత పరిష్కారంగా బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి వరదలు వచ్చినా అప్రోచ్ రోడ్డు దెబ్బతినకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేసి వంతెనపై పూర్తిస్థాయిలో రాకపోకలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రెండో వంతెన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే రామాలయ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.రెండో వంతెన అందుబాటులోకి రావడం వల్ల ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు భద్రాచలం మీదుగా ప్రయాణించే వాహనదారులకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సారపాక ఉపసర్పంచ్ కన్నదారి రమేష్, బూర్గంపాడు, భద్రాచలం మండలాల కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 10% పెరిగిన పంటల విస్తీర్ణం

**-ఎల్‌నినో ప్రభావం నుంచి రైతుకు కొంత ఉపశమనం**

**అత్తాపూర్ ఆగస్టు5,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గత ఏడాది స్థాపించిన సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీలోని రిమోట్ సెన్సింగ్ అండ్ జి.ఐ.ఎస్ వ్యవస్థ సేకరించిన ఉపగ్రహ చాయా చిత్రాల విశ్లేషణ ద్వారా వచ్చిన తాజా పంటల విస్తీర్ణం వివరాలని బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య విడుదల చేసారు.జూలై 29 వరకూ తెలంగాణా లో సాధారణ పంటల విస్తీర్ణం సుమారు 98 లక్షల 13 వేల ఎకరాలు కాగా అందులో సుమారు 33 లక్షల ఎకరాల విస్తీర్ణం లో (34 శాతం ) ఇప్పటికే వివిధ పంటల విత్తనాలు నాటారని ఆయన తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే ఇది పది శాతం అధికమని జానయ్య పేర్కొన్నారు. అత్యధిక విస్తీర్ణంలో పంటలు విత్తిన జిల్లాల్లో యాదాద్రి భువనగిరి(57 శాతం), మేడ్చల్ మల్కాజ్ గిరి (54 శాతం ),జనగామ (51 శాతం) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయని ఆయన వివరించారు.అదే విధంగా అతి తక్కువ విస్తీర్ణంలో విత్తనాలు నాటిన జిల్లాల్లో ఖమ్మం( 16 .5 శాతం), వనపర్తి (17.3 శాతం),వరంగల్ (20.1 శాతం) చివరి మూడు స్థానాల్లో ఉన్నాయన్నారు.పంటల వారీ వివరాలు పరిశీలించినట్లయితే గత ఏడాది వలే ఈ ఏడాది కూడా వరి,పత్తి,మొక్కజొన్న పంటలు సాగు విస్తీర్ణం లో సింహ భాగం ఆక్రమించాయని జానయ్య తెలిపారు

## సంతకాన్ని ఫోర్జరీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** హైడ్రా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఫైర్ ఎన్‌వోసిలను ఇంటర్ బోర్డుకు సమర్పించిన ప్రైవేటు, కార్పోరేట్ జూనియర్ కళాశాలల వ్యవహారం రాష్ట్ర విద్యా వ్యవస్థను కుదిపేసే అత్యంత తీవ్రమైన నేరమని ఎఐవైఎఫ్ తెలంగాణ రా ష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ అధికారుల సంతకాలను నకిలీ చేసి అనుమతులు పొందే స్థాయికి విద్యా మాఫియా బరితెగించిందంటే ప్రభుత్వ పరిరక్షణ ఎంత దారుణంగాఆ విఫలమైందో అర్థమవుతుందని సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరి ధరేంద్ర విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సెప్టెంబరు 8,9,10 తేదీలలో ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు

**హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** దేశ సంపద కొద్ది మంది కార్పోరేట్లకు కాదు దేశ ప్రజలకే హక్కుగా దక్కాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. దేశాన్ని పాలించే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం, అలాగే ప్రతి కుటుంబానికి అందుబాటులో వైద్యం, రైతులకు గిట్టుబాటు ధర, కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం, మహిళలకు భద్రత, ప్రజాస్వామ్య హక్కులకు రక్షణ కల్పించడమని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.వలిఉల్లాఖాద్రీ, కల్లూరి ధరేంద్ర స్పష్టం చేశారు. సెప్టెంబరు 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను బుధవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో వారు ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సభలలో కీలకంగా వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు.

# కోటిన్నర విలువైన గంజాయి స్వాధీనం

**ముగ్గురు నిందితుల రిమాండ్**

**మరో 8మంది పరార్..**

**కూసుమంచి, ఆగస్టు 5 (ప్రభాతవార్త )** కూసుమంచి మండలం ఖమ్మం సూర్యాపేట నేషనల్ హైవే జీలచెరువు సమీపంలో కూసుమంచి పోలీసులు ఈగల్ టీం సంయుక్త ఆపరేషన్ లో భాగంగా మంగళవారం భారీ ఎత్తున నిషేధిత గంజాయిని పట్టుకున్నారు. ఈ ఆపరేషన్ కు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం మధ్యాహ్నం వాహన తనిఖీలలో భాగంగా తనిఖీలు చేపడుతున్న సందర్భంగా హైవే రహదారిపై ఓ బొలెరో వాహనం, ఒక కారు, ఒక మోటార్ సైకిల్ ను ఆపగా వాహనదారులు అనుమానాస్పదంగా వ్యవహరిస్తూ పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నిలువరించగా ఈ వాహనాల్లో సుమారు 331 కిలోల గంజాయి బయటపడింది. ఈ గంజాయి తరలిస్తున్న వ్యక్తులు వంతల గోపీనాథ్, ఎం నాగరాజు, కిలో లక్ష్మణ్ లను అదుపులోకి తీసుకొని విచారించగా తాము ఒరిస్సా నుండి గంజాయిని తరలిస్తున్నట్టు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు వారి వద్ద నుండి గంజాయి తరలిస్తున్న వాహనాలను రెండు సెల్ ఫోన్లను పదివేల రూపాయలు నగదు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఒక కోటి 65 లక్షల 50 వేలు ఉంటుందని తెలిపారు. ఇంకా ఈ గంజాయి తరలింపు తో సంబంధం ఉన్న బురిడీ సీతారాం, అలంగి లైసెన్ శివప్ప, మనోజ్ కుమార్, దొండో అలియాస్ రాజు, కుర్ర లోకోన్, మల్లికార్జున్, మన్యం కార్తీక్ కుమార్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఈ ఆపరేషన్లో కూసుమంచి పోలీస్ సిబ్బందితోపాటు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# అమెరికాకు షాక్ ఇచ్చిన ఇజ్రాయెల్

**ట్రంప్ ప్రతిపాదనను అంగీకరించని నెతన్యాహు**



**టెల్ అవీవ్, ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు షాకిచ్చారు. గాజా కోసం అమెరికా మద్దతుతో రూపొందించిన ప్రణాళికకు ఇజ్రాయెల్ తిరస్కరించింది. అమెరికా ప్రతిపాదనను అంగీకరించలేదని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. హమాస్ పూర్తిగా నిరాయుధీకరణకు అంగీకరించిన తర్వాతే గాజాలో ప్రస్తుతం ఉన్న ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లేలా హామీలు ఇచ్చినప్పటికీ ఈ ప్రణాళికపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. తన సోషల్ మీడియా ఖాతాల్లో విడుదల చేసిన వీడియోలో నెతన్యాహు ఈ అంశంపై స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బృందం హమాస్‌ను నిరాయుధీకరించడం, గాజాను సైనిక రహిత ప్రాంతంగా మార్చడం సాధ్యమవుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రణాళికను మేం పరిశీలిస్తున్నాం. వారు మాకు ఒక ముసాయిదాను పంపారు. అయితే దానికి మేం అంగీకరించలేదు. అది మా ముసాయిదా కాదు. మా అభిప్రాయాలు, సూచనలను వారికి పంపించాం అని నెతన్యాహు స్పష్టం చేశారు.అమెరికా మద్దతుతో ఏర్పాటైన బోర్డ్ ఆఫ్ పీస్ ప్రతినిధులతో నెతన్యాహూ సమావేశమయ్యారు. హమాస్ నిరాయుధీకరణ పూర్తయిన తర్వాతే గాజాలో ప్రస్తుతం ఇజ్రాయెల్ సైన్యం ఉన్న ప్రాంతాల నుంచి ఉపసంహరణ చేపట్టాల్సి ఉంటుందని ఈ సమావేశంలో హామీలు లభించినట్లు సమాచారం. ఈ ఒప్పందాన్ని తిరస్కరించాలంటూ నెతన్యాహుపై ఆయన పాలక కూటమిలోని వామపక్ష అతివాద వర్గాల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రణాళికపై మరోసారి ఓటింగ్ నిర్వహించాలని ఇద్దరు అతివాద మంత్రులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రతిపాదన తొలుత చర్చించిన అంశాలకు అనుగుణంగా లేదని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఇద్దరు మంత్రులు సభ్యులుగా ఉన్న ఇజ్రాయెల్ భద్రతా కేబినెట్ ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ ప్రణాళికలో భాగంగా గాజా స్ట్రిప్‌లో అంతర్జాతీయ శాంతి పరిరక్షక దళాలను మోహరించే అంశం కూడా ఉన్నట్లు సమాచారం. అక్టోబర్ 27న జరగనున్న ఎన్నికలకు ముందు నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ పార్టీలో ప్రాథమిక ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో నెతన్యాహుకు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్, సెటిల్మెంట్స్ మంత్రి ఒరిట్ స్ట్రూక్ మరోసారి ఓటింగ్ నిర్వహించాలని కోరడాన్ని కేవలం ఎన్నికల ప్రచార వ్యూహంగా చూడాలని ఇజ్రాయెల్‌కు చెందిన థింక్‌ట్యాంక్ పరిశోధకుడు టాల్ ఎలోవిట్స్ అభిప్రాయపడ్డారు. నెతన్యాహుపై ఒత్తిడి పెంచేందుకే ఈ డిమాండ్ చేశారని పేర్కొన్నారు. కొసోవో, ఇండోనేషియా వంటి దేశాల సైనికులు గాజాలో మోహరించిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం వ్యవహరించే తీరు భిన్నంగా ఉండే అవకాశం ఉందని ఎలోవిట్స్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా గాజాపై దాడులను తగ్గించాలని ఇజ్రాయెల్‌పై అమెరికా చేస్తున్న ఒత్తిడి ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా ఇజ్రాయెల్ సైన్యం పాక్షికంగా వెనక్కి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో గాజాలో సైనిక చర్యలను నియంత్రించాలంటూ అమెరికా ఒత్తిడి పెంచినట్లు సమాచారం. ఇజ్రాయెల్ మీడియా కథనాల ప్రకారం సైనికులు గాజాలో దాడులు నిర్వహించాలంటే సాధారణ పరిస్థితుల్లో సైన్యాధిపతి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కొత్త ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సైనికులకు తక్షణ ప్రమాదం ఎదురైతే మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని సమాచారం. గతంలో ప్రాంతీయ కమాండ్ అధిపతి అనుమతితో దాడులు నిర్వహించే అవకాశం ఉండగా ఇప్పుడు అనుమతి ప్రక్రియను మరింత కఠినతరం చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించాలంటూ ప్రశ్నించగా ఇజ్రాయెల్ సైన్యం రాజకీయ నాయకత్వాన్ని సంప్రదించాలని సూచించింది. నెతన్యాహు కార్యాలయ ప్రతినిధి మాత్రం ఈ అంశంపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు.



రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహిస్తున్న అయూష్ వైద్య విద్యార్థులు

## రెండో రోజు కొనసాగిన ఆయుష్ వైద్య విద్యార్థుల ఆందోళన

**ఉప్పల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆయూష్ వైద్య కళాశాలలు, అనుబంధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులు చేపట్టిన ఆందోళన రెండో రోజుకు చేరింది. బుధవారం హైదరాబాద్ రామంతపూర్‌లోని ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల వద్ద తెలంగాణ ఆయూష్ హౌస్ సర్జన్స్ పోస్ట్ గ్రాడుయేట్ జెఎసి ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అయూష్ జెఎసి అధ్యక్షుడు డా.బి.రాజేష్ కళ్యాణ్, ఉపాధ్యక్షుడు డా.నితిన్ కుమార్, డా.హరికశ్రీ, డా.ముస్తాక్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి డా. జి.శ్రవణ్ రెడ్డి, డా.హబీబ్ అబ్బాస్, డా.జి.అఖిల్ కుమార్, ఎం.రాకేష్, కోశాధికారి డా.పి.శ్రవణ్‌కుమార్, డా.కృష్ణకుమార్, సంయుక్త కార్యదర్శులు డా.బి.సాహితి, ప్రణయ్ వాసుదేవ్, తదితరులు మాట్లాడుతూ తెలంగాణలో ఆయుష్ హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులకు చెల్లిస్తున్న స్టైపెండ్ దేశంలోనే అత్యల్పమని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పోలిస్తే తెలంగాణలో చెల్లిస్తున్న సైఫండ్ సగం కంటే తక్కువగా ఉందని ఆరోపించారు. జీవన వ్యయం, వసతి, ఆహారం, ప్రయాణం, విద్యా ఖర్చులు విపరీతంగా పెరిగినా గత పదేళ్లుగా స్టైపెండ్ లో ఎలాంటి పెంపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ఆయుష్ హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైపెండ్ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జేఏసీ పేర్కొన్నారు.. 2016 వరకు అల్లోపతి, ఆయుష్ వైద్య విద్యార్థులకు సమానంగా స్టైఫండ్ ఉండేదని, ఆ తర్వాత అల్లోపతి విద్యార్థులకు దశలవారీగా పెంచుతూ వచ్చారని, అయితే ఆయూష్ విద్యార్థులను మాత్రం పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. అల్లోపతి విద్యార్థులతో సమానంగా వివక్ష లేకుండా ఆయుష్ హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైపెండ్ తక్షణమే పెంచాలని ప్రభుత్వాన్ని జేఏసీ డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధివినాయక ఆలయం విరాళాల చోరీపై దర్యాప్తునకు ఆదేశం

**ఐదేళ్లుగా వివరాలపై దర్యాప్తునకు డిప్యూటి సిఎం షిండే ఆదేశం**

**ముంబయి, ఆగస్టు 5:** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ప్రసిద్ధ సిద్ధివినాయక ఆలయం విరాళాల చోరీ ఆరోపణలపై డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఐదేళ్లుగా ఆలయానికి అందిన నగదు విరాళాలు, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆడిట్ నిర్వహించి, సవివరమైన నివేదికను సిద్ధం చేసేందుకు అదనపు ప్రధాన కార్యదర్శి అసిమ్ గుప్తాను ఆయన నియమించారు. ప్రత్యేక ఆడిట్‌లో ఏవైనా అవకతవకలు బయటపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలోనే అత్యంత సంపన్న దేవాలయాలలో ఒకటిగా పరిగణించే సిద్ధివినాయక ఆలయం విరాళాలు చోరీ అవుతున్నట్లు మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ ఠాక్రే ఆరోపించారు. ఉద్యోగుల చేతివాటం వల్ల ప్రతి ఏటా రూ.18 కోట్ల విరాళాలు దొంగతనానికి గురవుతున్నాయని పార్టీ కార్యక్రమంలో తెలిపారు. అయోధ్యలోని రామ మందిరం నుంచి రూ. 1,400 కోట్లు అదృశ్యమయ్యాయని, సిద్ధివినాయక ఆలయం కూడా ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నదని రాజ్ ఠాక్రే విమర్శించారు. ఎనిమిది మంది ట్రస్టీలు ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు రాసిన లేఖను ఆయన చదివి వినిపించారు. మరోవైపు సిద్ధివినాయక ఆలయ ట్రస్ట్ చైర్మన్, శివసేన షిండే వర్గం నేత సదా సర్వంకర్ కూడా ఈ ఆరోపణలను ధృవీకరించారు. అక్రమాల గురించి తాను స్వయంగా ఏసీబీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సీసీటీవీలో అనుమానాస్పదంగా కనిపించిన ట్రస్ట్ అధికారులను తొలగించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడు రాజన్ పెందుల్కర్, ఆయన తొమ్మిది మంది సహచరులను అరెస్టు చేసినట్లు వివరించారు. ఈ కేసులో 45 మందిపై చర్యలు తీసుకున్నామని, వారందరినీ సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. అలాగే డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను మంగళవారం కలిసి విరాళాల చోరీ ఆరోపణలపై చర్చించారు.

## రికగ్నిషన్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న కెడిసిసిబి

**విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అత్యధిక టర్నోవర్ సాధించిన కృష్ణాజిల్లా కేంద్ర సహకారబ్యాంకు ప్రతిష్టాత్మక రికగ్నేషన్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు దక్కించుకుంది. ఆప్కాబ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు విజయవాడలోని బసవపున్నయ్య ఆడిటోరియంలో నిర్వహించారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి రూ.15వేలకోట్ల టర్నోవర్ సాధించిన కృష్ణా కేంద్రసహకార బ్యాంకు అత్యుత్తమ సేవలతో ఉత్తమ పురస్కారం అందుకుంది. ఈమేరకు ఆప్కాబ్ చైర్మన్, వీరాంజనేయులు, బాబు.ఏ, ఆప్కాబ్ యండి వి.రామకృష్ణల చేతుల మీదుగా కెడిసిసిబి చైర్మన్, రఘురామ్‌కు పురస్కారానికి అందచేసారు.

## ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆటో డ్రైవర్లు నిరవధికంగా సమ్మె



అభివాదం చేస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, బి.వెంకటేశం, వి.మారయ్య తదితరులు

**సైఫాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్షలాది మంది ఆటో, క్యాబ్, లారీ, బస్సు తదితర వాహనాల డ్రైవర్ల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆటో డ్రైవర్లు నిరవధికంగా సమ్మె చేపడతారని తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత సంఘాల జెఎసి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. డ్రైవర్లు ఏ పార్టీకి చెందినవారైనప్పటికి ముందుగా శ్రమజీవులేనని, వారిని కార్మికులుగా గురి౦చి సంక్షేమ చర్యలు చేపట్టాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. జెఎసి ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆటో, క్యాబ్, లారీ, బస్సు డ్రైవర్ల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిఆర్‌టియు ఆటో యూనియన్ అధ్యక్షుడు వి.మారయ్య అధ్యక్షత వహించగా సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, జెఎసి అధ్యక్షుడు బి.వెంకటేశం, నాయకులు ముఖేష్, రవిశంకర్, శ్రీకాంత్, ప్రవీణ్, మల్లేష్, సలీం, మాజీద్ సత్తిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ట్రాఫిక్ చలానాలు తగ్గించడంతోపాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్, సామాజిక భద్రతా పథకాలను అమలు చేయాలని ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. డ్రైవర్ల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ బిఆర్‌ఎస్ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు. బి.వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లను అమలు చేయకపోతే ఆగస్టు 15 తరువాత జరిగే అసెంబ్లీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు సదస్సు నిర్వహించి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తారని హెచ్చరించారు.

## పి.జి. కోర్సులకు అడ్మిషన్స్ నోటిఫికేషన్

**తిరుపతి హెల్త్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యనివర్శిటి, తిరుమల తిరుపతి దేవస్థానము వారు 2026-27 విద్యా సంవత్సరంకు గాను పలు పి.జి. కోర్సులకు సంబంధించి 01.08.2026వ తేది నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు స్విమ్స్ రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా తెలియజేశారు. యం.యస్సీ నర్సింగ్, యం.పి.టి, యంయస్సీ, అల్లైడ్ హెల్త్ సైన్సెస్‌లో డయాలిసిస్ టెక్నాలజీ, ఎకో కార్డియోగ్రాఫీ, కార్డియాక్ కేత్ టెక్నాలజీ, పెర్ఫ్యూషన్ టెక్నాలజీ, మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, మెడికల్ పిజిక్స్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్, యం.యస్సీ క్లినికల్ సైకాలజీ, స్పెషలైజ్డ్ నర్సింగ్ మొదలగు కోర్సులకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తులు స్విమ్స్ వెబ్‌సైట్‌లో లభ్యమగునన్నారు. వివరాలకు స్విమ్స్ వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. చివరి తేదీ సెప్టెంబరు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.

## స్విమ్స్ ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం

### -ఆసియా భారతీయుల్లో మధుమేహం -ప్రత్యేక లక్షణాలపై అవగాహన అవసరం

### -డా. సందీప్ కుమార్ మాథూర్

తిరుపతి హెల్త్, ఆగస్టు 5 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో టైప్2 మధుమేహంలో ఆసియన్ ఇండియన్ ఫినోటైప్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం బుధవారం శ్రీ పద్మావతి ఆడిటోరియం, ఓపీడీ బ్లాక్ నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. జైపూర్ రాష్ట్రం ఎస్ఎంఎస్ మెడికల్ కాలేజ్ నుండి ప్రొఫెసర్ మరియు హెడ్, ఎండోక్రైనాలజీ విభాగం ముఖ్య వక్తగా హాజరైన డా. సందీప్ కుమార్ మాథూర్ మాట్లాడుతూ టైప్ 2 మధుమేహం ఇతర దేశాల ప్రజలతో పోలిస్తే ఆసియా భారతీయుల్లో తక్కువ వయస్సులోనే వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. సాధారణంగా శరీర బరువు ఎక్కువగా లేకపోయినా పరిమాణం పెరిగి, సక్రమంగా పనిచేయని కొవ్వు కణాలు పెరగడం వలన ఇన్సులిన్ నిరోధకత ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇన్సులిన్ ఉత్పత్తి చేసే బీటా కణాల పనితీరు త్వరగా తగ్గిపోవడం వంటి ప్రత్యేక లక్షణాలు ఆసియా భారతీయుల్లో ఎక్కువగా కనిపిస్తాయని, ఈ ప్రత్యేక లక్షణాల సముదాయాన్నే ఆసియన్ ఇండియన్ ఫినోటైప్ అని పిలుస్తారు. ప్రత్యేక ప్రసంగం చేసి మధుమేహ నిర్వహణలో తాజా వైద్య పరిణామాలు, సమగ్ర చికిత్సా విధానాలపై తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డా. అలోక్ సచన్, మెడిసిన్ విభాగాధిపతి డా. అల్లాడి మోహన్, ఎండోక్రైనాలజీ అసోసియేట్ ప్రొ.డా. గాయిత్రి, వైద్యులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలు

**వడమాలపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



మండలంలోని టీసీ అగ్రహారంలో పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలు బుధవారం వేశారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి చిట్టిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులకు వ్యాధి తీవ్రతపై అవగాహన కల్పించారు. పశువులకు ఈ వ్యాధి సోకితే చర్మంపై పెద్ద పెద్ద దద్దుర్లు, బొబ్బలు ఏర్పడి అవి మానడానికి చాలా సమయం పడుతుంది. తీవ్రత ఎక్కువైతే వ్యాధి ప్రాణాంతకంగా మారే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. కావున పాడి రైతులం దరూ ముందుకు వచ్చి తమ పశువులకు తప్పని సరిగా టీకాలువేయించి, వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పశు సంవర్ధకశాఖ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పాదిరేడులో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టిన ప్రీ మాన్సూన్‌డ్రై సోయింగ్ పొలాలను పరిశీలించారు. పశుగ్రాస కొరత ఏర్పడకుండా ఉండటానికి ఈ విధానం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. వర్షాలు పడకముందే నేలలోని తక్కువ తేమను ఉపయోగించుకుని విత్తనాలు మొలకెత్తించే పీఎండీస్ కిట్స్ ద్వారా సాగు చేయడం వల్ల కరువు కాలంలో కూడా పశువులకు మేత కొరత ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారిఎం.మురళీధర్‌రెడ్డి, వీఎల్‌వో పూడి లోకనాథం, పశు సంవర్ధకశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డ భవిష్యత్‌కు పునాది

**వడమాలపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



తల్లిపాలే బిడ్డ భవిష్యత్‌కు పునాది అని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి పేర్కొన్నారు. బుధవారం వడమాలపేట మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవం జరిగింది. కాయం ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం, అప్పలాయగుంట వడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో, సూపర్‌వైజర్ గీతాంజలి, మహిళా యూనివర్సిటీ హోం సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ శాంతిశ్రీ, టాటా ట్రస్టు ప్రోగ్రామ్ అసోసియేట్ సంతోషిలు తల్లిపాల వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత బిడ్డ పుట్టిన గంట లోపు తల్లిపాలు ఇవ్వడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన శిశువుతో పాటు తల్లి ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. బాలింతలకు తగిన విశ్రాంతి, పోషకాహారం గురించి శాంతి శ్రీ వివరించారు. మహిళా యూనివర్సిటీ హోమ్ సైన్స్ డిపార్ట్‌మెంట్ స్టూడెంట్స్ తల్లిపాల ప్రాముఖ్యత గురించి నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, మహిళా సంఘ సభ్యులు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సంక్షేమం

**శ్రీకాళహస్తి, ఆగస్టు5 ప్రభాతవార్త:**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి దిశా నిర్దేశంతో



ప్రతినెల మొదటి బుధవారం జరుపుకునే యూనిట్ స్థాయి సమావేశం ఆగస్టు నెల మొదటి బుధవారం యూనిట్ నెంబర్ 13 ఎన్టీఆర్ నగర్ నందు జరిగింది. యూనిట్ ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నెమళ్లూరు బుజ్జి మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో బి ఎల్ ఏ లు చాలా బాగా కష్టపడ్డారని పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించినందుకు వారికి సభా మూలకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. బూత్ ఇన్చార్జిలు శివకుమార్, ఆకుల సునీత, చెందేటి బాలయ్య, భరత్ కుమార్, యూనిట్ పరిధిలో కార్యకర్తలు పసుపులేటి శంకరయ్య, జి రమేష్ బాబు, షేక్ సులేమాన్, శివ, హరి ప్రసాద్, టైలర్ వాసు, కృష్ణమాచారి, రత్నమ్మ, వంశీకృష్ణ, తేజ, శ్రీనివాసలు, గంగయ్య, కోటచారి, ఆదిఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు పోషకాహారంకు పునాది




**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్త:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ బ్యూరో యూనిట్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాలు పోషకాహారం ,ఆహార భద్రతకు పునాదిపై వక్తలు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిందూర ,దామోదరం పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఐ.వి. లలిత కుమారి శిశువు జననం జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలను ప్రారంభించి, తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని విషయాన్ని గుర్తు చేశారు. తల్లిపాలను ప్రోత్సహించడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడంతో పాటు, ఆహార భద్రత సాధనలో కూడా కీలక పాత్ర పోషించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ బ్యూరో ప్రోగ్రామ్ అధికారులు యూనిట్-7 డాక్టర్ పి. మాధవి ,యూనిట్-1 డాక్టర్ ఏ శోభ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

## కాషాయ కండువా వేసుకున్న...స్మార్టెక్ అధినేత శ్రీనివాస్ తేజ



**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్త:** తిరుపతికి చెందిన స్మార్టెక్ అధినేత శ్రీనివాస్ తేజ మదాల (డైమండ్ తేజ) విజయవాడలో బిజెపిలో చేరారు. ఆపార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు కూడా బిజెపిలో చేరారు. పార్టీ సిద్ధాంతాలు, దేశాభివృద్ధి, యువత సాధికారత లక్ష్యాలు తనను ఆకర్షించాయని శ్రీనివాస్ తేజ తెలిపారు.

## ఆస్పత్రి కమిటీకి దిశ నిర్దేశం : ఎమ్మెల్యే

**సత్యవేడు, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ ఆస్పత్రిలో డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశం నూతన సీహెచ్‌సీ ఆఫీసర్ కె.వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి సత్యవేడు ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ ఎమ్మెల్యే ఆదిమూలం అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు, వైద్యులు ఎమ్మెల్యేని పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని త్వరలోనే ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రితో ఇప్పటికీ చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మన కుటుంబం మన ప్రజలు మన ఆస్పత్రి మన ప్రభుత్వం అనే భావనతో సత్యవేడు ప్రభుత్వాస్పత్రిని అత్యాధునిక వైద్యసేవల కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇప్పటికే ఆస్పత్రిలో మానిటర్లు, ఇన్వర్టర్లు, ఆర్‌వో ప్లాంటు మరమ్మతులు మందుల సరఫరా, మెస్ నిర్వహణ మెరుగుదల, అన్ని వార్డులకు పెయింటింగ్ వంటి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సభ్యులు సూచించిన మేరకు ప్రహరీగోడ మరమ్మతులు, మినీ వ్యాన్ మరమ్మతులు, సీపీఏపీ యంత్రం ఏర్పాటు, అవసరమైన వైద్యులు, సిబ్బంది నియామకం వంటి అంశాలను కూడా ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు. సత్యవేడు ఆస్పత్రిలో ఉన్న భవనాలకు అనుగుణంగా అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే చెప్పారు. దీంతో పేద ప్రజలు చిన్న చిన్న వైద్యసేవల కోసం చెన్నై, తిరుపతి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్యం పొందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆపరేషన్ థియేటర్, స్కానింగ్ సెంటర్, డయాలసిస్ సెంటర్ వంటి సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలను అందించే దిశగా పని చేస్తామని తెలిపారు. సమావేశంలో ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు హేమభూషణం, ధనకుమార్, వైద్యాధికారులు వెంకటరత్నం, విద్యాసాగర్, ఈవో రవి, ఎస్ఐ సాయినాథ్‌చౌదరి, నాయకులు లోకయ్యరెడ్డి, నరేంద్ర, ఈశ్వర్, వినోద్, నాగరాజు, రాజా, అజిత్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణ వెంకటేశ్వర స్వామి భూములను... పేదలకు పంచాలి

### -దళిత గిరిజనుల సమస్యలు అధికారులు పట్టించుకోరా!

**పుత్తూరురూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



కల్యాణ వెంకటేశ్వర స్వామి భూములను పేదలకు పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దడాల సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ధర్మరాజుల ఆలయం వద్దనుంచి ర్యాలీగా పుత్తూరు తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ధర్నాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సొమ్మును ప్రజల ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు ధారాత్వం చేస్తూ పేదలపైన భారాల్లో పుత్తూరు కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పిస్తూ ప్రజల సొమ్మును దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను తుంగలో తెగిన రాష్ట్ర ప్రభుత్వం భూములన్ని ధనవంతులు భూ సాముల గుప్పిట్లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చెందారు. 25 ఎకరాలకు పరిమితం చేసి ధనవంతుల దగ్గర ఉన్న భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఏ గ్రామంలో చూసిన శ్మశనాలు సమస్య, దారులు సమస్య సాగు భూముల సమస్య ఇంటి స్థలాల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు రాష్ట్రప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 24వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈశ్వరాపురం ఏఏ డబ్ల్యు కాలనీకి శ్మశాన స్థలం లేదని, బొజ్జనత్తం ఎన్టీఆర్ కాలనీకి శ్మశనానికి స్థలం సరిహద్దు చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తలారి బాలకృష్ణ, సంఘం నాయకులు విజయ్, మునిశంకర్, హరిబాబు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి టీడీపీ

**పుత్తూరురూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శాఖమూరి గోపికృష్ణ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో, ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సూచనలతో పుత్తూరు మున్సిపాలిటీ 12వ వార్డు అమరంకండ్రిగ బూత్ పరిధిలో బూత్ ఇన్‌చార్జి గోపికృష్ణ మాట్లాడుతూ జరిగిన రెండేళ్ళ పరిపాలనలో సంక్షేమం, అభివృద్ధిలపై ఇంటింటికి కూటమి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను మహిళలకు అందజేసి వారికి పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ

**పుత్తూరురూరల్,ఆగస్టు 5 ప్రభాతవార్త:**

పుత్తూరు మెయిన్ స్కూలు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతినాయక్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంధ్య మహిళా ట్రస్టు ప్రతినిధులు గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ టీచర్లు హైమావతి, సహాయకులు పాల్గొన్నారు.

## సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తా!

**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



రేణిగుంట విమానాశ్రయం కు వెళ్లే మార్గం వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ గిరిజన బాలుర గురుకుల పాఠశాల సమస్యలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రేణిగుంట జనసేన యువనేత మిథున్ శాలి వాగ్దానం చేశారు. రేణిగుంట సాంఘిక సంక్షేమ గిరిజన బాలుర పాఠశాలను మిథున్ శాలి ప్రిన్సిపల్ అనుమతి తీసుకొని తరగతి,హాస్టల్ల గదులు డైనింగ్ హాలును బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. హాస్టల్ వంటగది నందు సిబ్బంది కొరత ఉందని ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భోజనం బాగుందని కితాబిచ్చారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, వైద్య సదుపాయాలను నర్సును అడిగి తెలుసుకున్నామన్నారు. అన్ని సమస్యలను అధికారులతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసైనికులు జ్యోతి, మణికంఠ, మహేష్, యోకేష్, చిన్న, మోహన్ తదితరులతో పాటు పాఠశాల ప్రిన్సిపల్ రవికాంత్, టీచర్లు హరిబాబు, బాలాజీ, చిన్ని కృష్ణ పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు...జీవితాంతం రక్ష!

**రేణిగుంట,ఆగస్టు 5 ప్రభాతవార్త:**



తల్లిపాలు బిడ్డకు జీవితాంతం వ్యాధి నిరోధక శక్తిని పెంచుతూ రక్షగా ఉంటుందని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయేషా అన్నారు. రేణిగుంట మండలం కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఒ కృష్ణవేణి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఆయేషా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వీలైనంతవరకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. బిడ్డకు ఆపాలు జీవితాంతం వ్యాధి నిరోధక శక్తి పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే బర్త్ సర్టిఫికెట్ సులభంగా లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి లీల ప్రియ, అంగన్వాడి టీచర్లు నాగరత్నమ్మ, మునీశ్వరి, అంగన్వాడి హెల్పర్లు లక్ష్మి ...ృ, రూప, ఆశా వర్కర్లు లక్ష్మీ ...్మప్రసన్న తదితరులు పాల్గొన్నారు..

# తిరుపతి డివిజన్

## ప్రేక్షకులను ఆకట్టుకున్న అర్జున తపస్మాన్

**రామచంద్రాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



నూతుగుంట పల్లిలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో బుధ వారం అర్జున తపస్మాన్ హరికథ ప్రేక్షకులను ఆకట్టుకున్నది. భాగవ తారిణి పూర్ణిమ తన గాన మాధుర్యంతో ప్రేక్షకుల కన్నులకు కట్టినట్లు వినిపించారు. అర్జునుడు పాశుపదాస్త్రం కోసం తపస్సుకు వెళ్ళడం, అక్కడ శివుడిని మెప్పించి పాశుపదాస్త్రం పొందడం వంటి ఘట్టాలను చక్కగా వినిపించారు. ఈ కార్యక్రమానికి బొప్పరాజుపల్లి గ్రామానికి చెందిన కుమ్మర సిద్దయ్య జ్ఞానమ్మ కుటుంబ సభ్యులు కుమ్మర శంకరయ్య దేవకి ఉభయదారులుగా వ్యవహరించారు.

## తల్లి పాలు పిల్లలకు శ్రేష్టం : ఐసిడిఎస్

**రామచంద్రాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**




తల్లి పాలు పిల్లలకు శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి అన్నారు. బుధవారం బొప్పరాజుపల్లి, గోకలాపురం అంగన్‌వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ జన్మించిన గంటలోపు తల్లి పాలు పట్టించాలని అన్నారు. మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే పిల్లలకు ఇవ్వాలన్నారు. ఆపై అనుబంధ పోషకాహారాలు అందించాలని, రెండేళ్ళ వరకు తల్లి పాలు అందిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరిగి శారీరక, మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి క్యాకర్తలు ప్రమీల, విమల, హరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో చదివి లక్ష్యాలను సాధించాలి : డిఈఓ

**రామచంద్రాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని డిఈఓ కుమార్ సూచించారు. బుధవారం కట్ట క్రింద వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో కలసి మిషన్ ఎస్ఎస్‌సిపై చర్చించారు. క్రమశిక్షణతో విద్యనభ్యశించాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగం తగ్గించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కష్టపడి ఇష్టంగా చదవాలన్నారు.ఎంఈఓలు మార్కొండయ్య, జయవేలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన...ఎంఎస్ఎంఈ డైరెక్టర్

**రామచంద్రాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు బుధవారం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లి కరకట్ట లోని ముఖ్యమంత్రి నివాసంలో కలసి రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహం, ఉపాధి అవకాశాల విస్తరణకు సంబంధించిన అంశాలను వివరిం చారు. దీనిపై సానుకూలంగా విన్న ముఖ్యమంత్రి పలు సూచనలు, సలహాలు ఇస్తూ చినబాబు పనితీరును అభినందించారు.

## మాతృ మరణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలి

### -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



జిల్లాలో ఇటీవల పెళ్లకూరు, ఎం.ఆర్. పల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన రెండు మాతృ మరణాలపై సమగ్రంగా విచారణ చేపట్టి, మరణాలకు దారితీసిన కారణాలను గుర్తించి పూర్తి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మాతృ మరణాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చోటుచేసుకున్న మాతృ మరణాల వివరాలు, సంబంధిత గర్భిణులకు అందించిన వైద్య సేవలు, ప్రసవానికి ముందు మరియు ప్రసవ సమయంలో తీసుకున్న వైద్యపరమైన చర్యలు, ఆసుపత్రులకు తరలించిన విధానం తదితర అంశాలపై అధికారులతో సమీక్షి ...ంచారు.పెళ్లకూరు, ఎం.ఆర్. పల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన రెండు మాతృ మరణాలకు సంబంధించిన కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణులకు అందించిన ప్రాథమిక వైద్యం నుంచి ఉన్నత వైద్య సేవల కోసం రిఫర్ చేసిన విధానం వరకు ప్రతి అంశాన్ని పరిశీలించి, ఎక్కడైనా లోపాలు, జాప్యం లేదా సమన్వయ లోపం ఉన్నట్లయితే వాటిని స్పష్టంగా గుర్తించాలని సూచించారు. మాతృ మరణాలపై నిర్వహించే విచారణలో వాస్తవ పరిస్థితులను సమగ్రంగా నమోదు చేసి, కారణాలు, వైద్య సేవల వివరాలు, తీసుకున్న చర్యలు, లోపాలు ఉంటే వాటి వివరాలతో కూడిన నివేదికను నిర్ణీత సమయంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, సంబంధిత వైద్యాధికారులు, కమిటీ సభ్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సత్యవేడు ఎమ్మెల్యే పర్యటన

**వరదయ్యపాలెం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



మండలంలో బుధవారం సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వరదయ్యపాలెం మండలం కువ్వకొల్లి గ్రామంలో చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ఎ.రాజయ్య, కుటుంబాన్ని పరామర్శించి, ఆయన భార్య ఎం. లక్ష్మీమ్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.2.00 లక్షల చెక్కును వరదయ్యపాలెం మండల తహసీల్దార్ (ఎంఆర్వో)తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్...



**శ్రీకాళహస్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పట్టణంలోని బీపీ అగ్రహారం ప్రాంతంలోని ఓ పబ్లిక్ ప్రైవేటు పాఠశాల వద్ద తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చిన్నారుల ప్రాణాలకు సంకటంగా మారింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబందించి విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు సంబంధిత శాఖ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవటం లేదని వాపోయారు.సంఘాలు వినతిపత్రాలు సమర్పించినా సంబంధిత ఏఈ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. బీపీ అగ్రహారంలో ప్రధాన రోడ్డును ఆనుకుని చేతికందేవిధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. అక్కడ కంచె, హెచ్చరిక బోర్డులు లేవు. ఇక్కడ ఓ ప్రైవేటు పబ్లిక్ స్కూల్ ఉండటంతో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వందలాది మంది చిన్నారులు ఈ దారిలోనే పాఠశాలకు వెళ్తున్నారు. స్థానికులు చెబుతున్నదేమిటంటే సైకిల్ అదుపు తప్పి తగిలినా, పిల్లలు ఆటలో ఉత్సాహంగా పరిగెత్తుతూ తాకినా చాలు, పెను విషాదం తప్పదు. ఇది ప్రమాదానికి నిలువెత్తు నిదర్శనం. 3 నెలలుగా ఈ ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్ల విద్యుత్‌శాఖ ఏఈకి పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అయినప్పటికీ అధికారులు కనీసం స్థల పరిశీలనకు కూడా రాలేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలికోరుతున్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసీల్దార్

పెనగలూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ఏకే ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధ వారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పెనగలూరు మండలం దామనచర్ల రెవెన్యూ విలేజ్ లోని సర్వే నెంబర్ 1లో ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసారు. మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణ కు గురి అయితే కఠిన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతుంటే గ్రామ సేవకులు ఉన్నతాధి కారులకు తక్షణమే సమాచారం అందించాలని లేని పక్షంలో వీఆర్ఏ లపై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు

## ఉపాధ్యాయ, ఉద్యోగులకు డిఏ లు అందని ద్రాక్షేనా

పెనగలూరు,ఆగస్టు 5 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కు 5 డిఏలు పెండింగ్ పెట్టి అందని ద్రాక్ష లాగా ప్రభుత్వము వ్యవహారిస్తున్న తీరు పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.హరి. ప్రసాద్, పెనగలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాస కుమార్, యం.నరసింహారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ జూలై 2024 నుండి ఐదు విడతలు డిఏలు విడుదల చేయకపోవడం, పిఆర్సీ, ఐఆర్ ఊసులేకపోవడం, సరెండర్ లీవ్ బకాయిలు నాలుగు ఏళ్ళు గా చెల్లింపు లేకపోవడం వల్ల ప్రభుత్వం పై ఉద్యోగుల స్వరం మారుతోందని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ఇన్సూరెన్స్ విధానం అమలుచేస్తామని ఏడాదిన్నర క్రితం చెప్పినా కనీసం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని నివారించి, వారి స్వరం పెంచకముందే వెంటనే స్పందించాలని సమస్యలు పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా కోరారు. కావున ఆ దిశగా రూట్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానం రద్దు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

-టీడీపీ మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి

పెనగలూరు,ఆగస్టు 5 ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెనగలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం పెనగలూరు మండలం కాకర్ల వారిపల్లి గ్రామంలో రెండేళ్ల అభివృద్ధి నమ్మకం సంక్షేమం కార్యక్రమం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసన్న, మాజీ మండల అధ్యక్షుడు జయరామయ్య నాయుడు, మాజీ సర్పంచ్ పెరుగు చంద్రమోళి, రైతు సంఘం అధ్యక్షుడు పెరుగు కిష్టయ్య నాయుడు, మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెమిస్టర్‌లో ఫలితాల్లో శ్రీవశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాల లో మంగళవారం విడుదలైన సెకండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ డిగ్రీ విద్యార్థుల్లో తమ కళాశాలకు చెందిన భూజన్ విద్యార్థి 9.8 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే టాపర్గా నిలిచిందని అదేవిధంగా తమ కళాశాలలో 84 మందిలో 80 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిబ్యాల నారాయణ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష సమయాలలో తమ విద్యార్థులు చక్కటి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించడం ఆనందకరమైన విషయం అని అన్నారు. ప్రచార ఆర్భాటాలు లేకుండా తమ కళాశాలలో 9.3, 9.2, 9.0 తదితర జిపిఏ లతో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన రేవతి, ప్రభాకర్, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, మహేశ్వరి, సురేష్, చంద్రమోహన్, రామాంజ నేయులు, రెడ్డిశ్వర్, నాగమణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం: సిడిపిఓ

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని రైల్వేకోడూరు సిడిపిఓ రేణుక అన్నారు. బుధవారం రైల్వే కోడూరు మండలంలోని న్యూ కృష్ణా నగర్‌లో తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు సిడిపిఓ ఎస్ రేణుక మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు సూచించారు. పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రిపాలు వెంటనే తాపించడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అలా తపించకపోయినా తల్లికి, బిడ్డకి కలిగే నష్టాలను విశ్లేషిస్తూ తల్లులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలను నెల మొదటి నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమాలను విధిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల, సుబ్బలక్ష్మి, యశోద, అంగన్వాడి కార్యకర్తలు రాజేశ్వరి, లక్ష్మీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాతమ్మ తిరునాళ్లకు ధ్వజారెడ్డి 2 లక్షలు విరాళం

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



రైల్వే కోడూరు మండలంలోని అరుంధతి వాడలో శ్రీశ్రీశ్రీ మాతమ్మ తల్లి తిరునాళ్లకు రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజరెడ్డి గ్రామస్తులకు రెండు లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విజ్ఞప్తి మేరకు రెండు లక్షల నగదును ఆయన బుధవారం అందజేశారు. అనంతరం రామిరెడ్డి ధ్వజరెడ్డిని అరుంధతి వాడకు చెందిన గ్రామస్తులు రామిరెడ్డి ధ్వజారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరివర్మ, నాగేశ్వరరావు, కాలయ్య, నాగరాజు, కోడూరు ప్రసాద్, చంగయ్య తోపాటు సర్పంచులు దార్ల చంద్రశేఖర్, నాయిని హరికృష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆర్ వి.రమణ, మహేశ్వర్ రెడ్డి, బత్తిన ఆనంద్, ప్రతాప్ రెడ్డి, అనంతరాజుపేట మైనార్టీ నాయకుడు ఎస్కే షఫీ, బత్తలమని, మల్లు కృష్ణారెడ్డి, కంభంపాటి శ్రీనివాసులు రెడ్డి, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి...ఆశీర్వదించండి

-టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అభివృద్ధి అనే నినాదంతో పనిచేస్తున్నారని అందుకు ప్రజల ఆశీర్వాదం ముఖ్యమని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. బుధ వారం రైల్వేకోడూరు మండలంలోని సురపు రాజు పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సీనియర్ టిడిపి నాయకులు సురపు రాజు సుబ్బరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూపనందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు నిరంతరం అభివృద్ధి కోసమే ఆరాటపడుతున్నారని గతంలో మోసకారి పరిపాలన లేదని ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎంతో చిత్తశుద్ధితో ఓట్లు వేసి గెలిపించుకున్నారని ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఇంటింటి కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధిని సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగరాజు రవి కుమార్ రాజు, శంకర్ రాజు, రామరాజు, మద్దెనగిరి, జయరామరాజు, డీకే ఆర్, శివయ్య, మధుసూదన్ రాజు,పటాన్ మోల,తిప్పన రాజశేఖర్,పసుపులేటి జయ చంద్ర,ఆకేపాటి సుకుమార్ రెడ్డి,పందేటి వెంకటరామరాజు, మాజీ సర్పంచ్ పుష్పలత, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ విజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవం ప్రారంభం

నారాయణవనం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



ఆడినెలలో ప్రారంభమయ్యే ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవాలు బుదవారం సాయంత్రం నుంచి ప్రారంభమైనది. నారాయణవనం మేజర్ పంచాయతీలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదే సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో కొలువుదీరిన ఆండాల అమ్మవారి తిరువాడిపుర ఉత్సవం 10 రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం జరుగుతుందని టిటిడి అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రం అమ్మవారిని తిరుచ్చివాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు.

## గుంతలమయంతో దర్శనమిస్తున్న అంజూరు ప్రధాన కాజ్‌వే

కేవీబీపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:



మండలంలోని అంజూరు పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రధాన కాజ్‌వే రోడ్డు అధ్వానంగా గుంతల మయంతో దర్శనమిస్తోంది. ఈ యొక్క ప్రధాన కాజ్‌వే మూడు గ్రామాలకు అంజూరు ఎస్టీ కాలనీ, అంజూరుపాళెం, అంజూరుకు రాకపోకలుగా ప్రధాన రహదారిగా కాజ్‌వే బ్రిడ్జి ఉందని కాజ్‌వే శిథిలావస్థకు గురై వర్షం పడితే వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలపడం జరిగింది. పలుమార్లు అధికారులకు తెలియజేసినా కూడా ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికే ఈ ప్రధాన కాజ్‌వే బ్రిడ్జి రహదారి గుంతలతో అస్తవ్యస్తంగా మారింది కాబట్టి అధికారులు వెంటనే స్పందించి యొక్క ప్రధాన కాజ్‌వే బ్రిడ్జిని పునర్నిర్మించాలని చుట్టు పక్కల గ్రామస్తులు తెలపడం జరిగింది. రాబోయేది వర్షాకాలమని ఈ యొక్క ప్రధాన కాజ్‌వే బ్రిడ్జికి వరద నీరు పోటెత్తుతుందని, చెరువుల తూము నీరు కూడా ఇదే కాజ్‌వే బ్రిడ్జికి కింద పోయే పరిస్థితి నెలకొనిందని ప్రమాదం పొంచి ఉండడంతో పాటు కాజ్‌వే బ్రిడ్జికి పక్కనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వర్షాకాలంలో ఇదే రోడ్డుపై విద్యార్థులు తమ గమ్య స్థానాలకు చేరుతారు కాబట్టి ఈ సమస్యపై మండల స్థాయి అధికారులు, జిల్లా ఆర్అండ్‌బీ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క కాజ్‌వే బ్రిడ్జి రోడ్డు పనులు చేపట్టాలని చుట్టు పక్కల గ్రామస్తులు కోరారు.

## బడి మానితే...భవిష్యత్ చీకటే!

కేవీబీపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పిల్లల చేతిలో పనిముట్లు కాదు పుస్తకాలు ఉండాలి. బడి బయట ఒక్క చిన్నారి కూడా ఉండకూడదన్నదే నా లక్ష్యమని కేవీబీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూనాటి సురేష్ అన్నారు. బడి బయట ఉన్న విద్యార్థులను తిరిగి పాఠశాలకు తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన మండలంలోని కళత్తూరు, కాట్రపల్లి, పెరిందేశం, రాయపేడు, ఒళ్లూరు, పాతపాళెం, ఒళ్లూరు ఎస్టీ కాలనీ, వగత్తూరు ఎస్టీ కాలనీ, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలసి విద్య ప్రాధాన్యాన్ని వివరించారు. చదువు మానేసిన పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థుల వివరాలు తెలుసుకుని, వారిని వెంటనే బడికి పంపించాలని కోరారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆస్తులు కాదు, విద్యే పిల్లలకు శాశ్వత సంపద. చదువు లేని జీవితం మారుతుందని తెలిపారు. పేదరికం అనే చీకటిని పారద్రోలే ఏకైక దీపం విద్య మాత్రమే అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, ప్రతిభను వెలికితీసే అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌పై ప్రధానోపాధ్యాయుడు సురేష్ చూపుతున్న చొరవను తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కేవీబీపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలం పెరిందేశం గ్రామంలో మంచినీటి సమస్యను స్థానిక జనసేన పార్టీ నాయకుల దృష్టికి రాగ వెంటనే సమస్యను పరిష్కరించారు. గ్రామస్తులు జన సేన నాయకులను అభినందించారు. కొన్ని రోజులుగా తాగునీటి బోరు మరమ్మతులకు గురవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం అవస్థలు పడ్డారు.ఈ సమస్య జనసేన నాయకులకు దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే వారు స్పందించి సమస్య పరిష్కరించారు. కేవీబీపురం జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్, మండల కార్యదర్శి పాపయ్య పెరిందేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు జె.సిద్ధా స్థానిక జన సైనికులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి తనవంతు సహకారం : ఎంఎల్ఏ

చంద్రగిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



చర్చి నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక పాతపేటలోని లూకస్ లితరెన్ చర్చి నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏకి చర్చి ఫాదర్స్, కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి!

-బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త:





స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా వుండాలని పార్టీ జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి అన్నారు. బుధవారం రాయలచెరువు కట్ట సమీపంలోని వేయికాళ్ళ మండపంలో బిజెపి మండల అధ్యక్షుడు నరసాని జనార్ధన్ నాయుడుతో కలసి బిజెపి పధాధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఎల్ఏలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు వెంకటముని, జిల్లా మాజీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గోపినాథ్ రెడ్డి, నాయకులు శివశంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజీవ్ రెడ్డి, చంఢీశ్వర్ రెడ్డి, మౌనిక, రమాదేవి, మనోహర్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరూరులో జోరుగా ఇంటింటికి కూటమి కార్యక్రమం

తిరుపతిరూరల్, ఆగస్టు4 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలం పేరూరు పంచాయతీలో 2ఏళ్ల అభివృద్ధి, నమ్మకం, సంక్షేమం కార్యక్రమం 9వ రోజు విజయవంతంగా కొనసాగింది. ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి, తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఏ.ఈశ్వరరెడ్డిలకు స్థానిక నాయకులు ఘన స్వాగతం కలికారు. ముందుగా శ్రీవినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి కూటమి ప్రభుత్వ రెండు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లిందని తెలిపారు. పేరూరులో రూ.1.50కోట్లతో 48 అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరూరు టిడిపి అధ్యక్షుడు నాగూరు శ్రీనివాసులు, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులు ల్యాప్స్‌పై...

ఎంపిడిఓ దేవిక సీరియస్

తిరుపతిరూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలంలో పిజిఆర్ఎస్ ఫిర్యాదుల లాప్స్ అవుతున్న అంశంపై ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.దేవిక తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించాలని అధికారులను కఠినంగా ఆదేశించారు. తెలియదు... చేయలేను అనే మాటలు అసలు వినిపించకూడదని, బాధ్యతగా పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్, తఫాలా, ఆర్టీఐ, తల్లికి వందనం వంటి ప్రజా వినతులు ఎక్కడా లాప్స్ కాకుండా చూడాలని ఆమె సూచించారు. బియాండ్‌కు వెళ్లి ఫిర్యాదులు కూడా ఇంకా పరిష్కారం కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎందుకు జాప్యం జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. తిరుపతిరూరల్ మండలంలో కొత్తగా విధుల్లో చేరిన కార్యధర్ములకు జీతాలు ఎందుకు జమ కాలేదని నిలదీశారు. పనితీరును మెరుగుపరుచుకోకుండా జీతాలు ఇవ్వడం సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే 'తల్లికి వందనం, అక్షరాంధ్ర' తదితర ప్రభుత్వ పథకాల అమలులో కొంతమంది సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గమనించి, వెంటనే పనితీరును మార్చుకుని క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని హెచ్చరించారు. ఇన్‌చార్జి ఎంపిడిఓ హయాంలో నైన మండల పరిపాలనను క్రమబద్ధీకరించి, ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి...

నగరంలో నీటి కష్టాలకు చెక్ పెడతాం

-తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి

తిరుపతి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



తిరుమల శేషాచల కొండల నుండి వచ్చే ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి నగరంలో నీటి కష్టాలకు చెక్ పెట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. సిటీ ఆఫ్ లేక్స్ ప్రాజెక్ట్ లో భాగంగా మున్సిపల్, తుడా, ఇరిగేషన్ అధికారులతో కలిసి తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, కమిషనర్ శారదా దేవిలు నగరంలోని దివ్యరామం, మాల్వాడి గుండం, కపిల్ తీర్థం ఫారెస్ట్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు త్రాగునీటి కొరత రాకుండా శేషాచల కొండల నుంచి వచ్చే వర్షపునీటిని నిలువ చేసేందుకు పరిశీలన చేశామన్నారు. నీటిని ఇక్కడే నిల్వ చేయడం భూగర్భ జలాలు పెరగడంతో పాటు తిరుపతి లో నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. కపిల్ తీర్థం ఫారెస్ట్ లో మూడు కుంటలు ఉన్నాయని వాటిని మరింత పెంచితే కొంతమేర నీటిని నిల్వ ఉంచేందుకు వీలుంటుందని తెలిపారు. 200 మీటర్ల మేర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఐదు కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రదేశంలో మరింత పెద్దగా పాండ్స్ ఏర్పాటు చేయగలిగితే తిరుపతికి నీటి కొరత తీరుతుందని తెలిపారు. తిరుపతి ప్రజలతో పాటు, తిరుమలకు వచ్చే భక్తులకు తగినంత నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రకృతికి దెబ్బ తినకుండా ఈ ప్రదేశంలో నీటి నిలువ చేసేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పేరూరు చెరువును కూడా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు రవీంద్ర, శ్యాంసుందర్, ప్రసాద్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు ప్రసాద్, భాషా, హార్టికల్చర్ ఆఫీసర్ మాలతి, ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, తుడా, మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

- జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్

నారాయణవనం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఇంటింటి కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ ఎజెంట్ ఇంచార్జ్ కోనేటి సుమన్‌కుమాంపేర్కొన్నారు. మండల కేంద్రంలోని నారాయణ వనం మేజర్ పంచాయతీ పద్మావతీ నగర్ (బిసికాలనీ)లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో విశేష స్పందన లభించింది. సుమన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రివర్యులు లోకేష్‌లు ఎన్నికల్లో ఇచ్చిన హామిలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్నట్టు గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి, ఎపిని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300మంది మహిళలు, యువకులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బాలమురగన్, సోడా మణిరెడ్డి, రాజేష్, పాల్ కుమార్, శంకర్, మహిళలు, యువకులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమునిచెరువులో తల్లిపాలు వారోత్సవాలు

నారాయణవనం, ఆగస్టు 1 ప్రభాతవార్త :



నారాయణవనం మండలం భీమునిచెరువు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎ సూపర్‌వైజర్లు బేబి తెలిపారు. భీమునిచెరువు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురిటి బిడ్డకు ముర్రుపాలు తాగించడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ఆరునెలల పాటు బిడ్డకు తల్లిపాలునే అందించాలన్నారు. బిడ్డకు మంచినీరు, గ్లూకోజ్ నీళ్లు, వేడి నీళ్లు తాగించరాదన్నారు

## వాడ వాడల ఘనంగా భరణి కృత్తిక వేడుకలు

నారాయణవనం, ఆగస్టు 5 ప్రభాతవార్త :



సుబ్రమణ్యంస్వామి పవిత్ర నెల అయిన ఆడినెలలో వచ్చే ఆడికృత్తిక వేడుకలను పురస్కరించుకొని బుధ వారం భరణీ కృత్తిక మొక్కు కలిగిన భక్తులు తమతమ ఇళ్లలను శుద్ది చేసిన తర్వాత సుబ్రమణ్యస్వామికి పూజలను నిర్వహించారు. హారోం హర నామంతో సుబ్రమణ్యంస్వామి ఆలయాలు పులకించింది. భక్తులు సముదాయం, నారాయణవనం నుంచి హారోం, హర నామంతో కావళ్లతో తిరుత్తణి, పుత్తూరు, కైలాస కోనకు బయలుదేరారు. భక్తులు తమ ఇళ్లలో తయారు చేసిన పిండి వంటలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించుకున్నారు. కైలాసనాథకోనలో వెలసిన బాలసుబ్రమణ్యంస్వామి ఆలయంలో భరణి కృత్తిక వేడుకలుఘనంగానిర్వహించారు.పలువురు భక్తులుకావడితోతరలివచ్చి స్వామి వారికి సమర్పిం చుకున్నారు.

